# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 2 సంచిక : 27 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల శుక్రవారం 2 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :2 ISSUE : 27 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA FRI 2 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## కూతురు రాజకీయ ఎంట్రీపై మంత్రి నారాయణ క్లారిటీ!



- తన కూతురు షరణి మేయర్‌గా పోటీ చేయదని నారాయణ స్పష్టీకరణ
- తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లోకి రారని వెల్లడి
- ప్రజా సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:తన కుమార్తె షరణి రాజకీయ ప్రవేశంపై వస్తున్న వదంతులకు ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ తెరదించారు. తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లోకి రారని, తన కుమార్తె మేయర్‌గా పోటీ చేస్తారంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ, ఈ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేశారు.తనపై ఎన్ని ఆరోపణలు వచ్చినా తాను పట్టించుకోనని మంత్రి నారాయణ అన్నారు. "కామెర్ల రోగికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది"

- మిగతా 2లో

## 34% బీసీ రిజర్వేషన్లు రద్దు!

### ఏపీ స్థానిక ఎన్నికలపై హైకోర్టు కీలక తీర్పు..




- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించే జీవోల రద్దు
- మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని హైకోర్టు స్పష్టీకరణ
- ఆరు వారాల్లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- వార్డుల పునర్విభజన, ఇతర అంశాలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన ధర్మాసనం

- మిగతా 2లో

## లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ



- యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ

- మిగతా 2లో




## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం

- గత ప్రభుత్వంపై రేపల్లె సభలో చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వెంటిలేటర్‌పై పెడితే, తాము ఆక్సిజన్ అందించి కాపాడామన్న సీఎం
- అమరావతిని ఎడారి, శ్మశానం అన్నారని.. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారని ఫైర్
- బీసీల రిజర్వేషన్లకు గత ప్రభుత్వం కుట్రపూరితంగా అడ్డుపడిందని ఆరోపణ
- స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నామని స్పష్టం

పెన్ పవర్ డెస్క్:గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేశారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తెలుగుదేశం పార్టీ 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, గత 'గొడ్డలి పార్టీ' ప్రభుత్వం దాన్ని 24 శాతానికి తగ్గించిందని ఆరోపించారు. "దీనివల్ల దాదాపు 16,800 మంది బీసీలు పదవులు కోల్పోయారు. మేము మళ్లీ 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తే, వాళ్లే కోర్టుకు వెళ్లి అడ్డుపడ్డారు. బీసీలపై ద్వేషంతోనే ఈ కుట్ర చేస్తున్నారు. అయినా మేం వెనకడుగు వేయం. రేపే సుప్రీంకోర్టుకు వెళుతున్నాం. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాడతాం" అని ఆయన స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన ఆర్థిక విధ్వంసంపై చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. "అప్పులు దొరక్కపోతే రాష్ట్ర ఆస్తులను తాకట్టు పెట్టారు. కనీసం మద్యపాన నిషేధం హామీని నిలబెట్టుకోకుండా, భవిష్యత్తులో 25 ఏళ్లపాటు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన దారుణమైన పరిస్థితిని సృష్టించారు. మేం అధికారంలోకి వచ్చాక ఆ అప్పుల వడ్డీ రేట్లను తగ్గించి, ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం" అని వివరించారు. ముఖ్యమంత్రి అంటే సెక్రటేరియట్‌లో కూర్చోవడం కాదని, సామాన్యుడిలా ప్రజల మధ్య ఉంటూ

- మిగతా 2లో



## నెల రోజుల్లో డీఎస్సీ 2.0

### అధికారులకు మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు

- నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదలకు ఆదేశం
- పదో తరగతి ఫలితాల కోసం 'మిషన్ మార్చ్' పకడ్బందీగా అమలు
- యూనివర్సిటీల్లో 1523 అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు
- స్కూల్ డ్రాపౌట్ల నివారణకు 'జీరో డ్రాప్ అవుట్ మిషన్'
- విశాఖలో ఏయూ శతాబ్ది ఉత్సవాల గుర్తుగా ప్రతిష్టాత్మక గ్రంథాలయం

పెన్ పవర్ డెస్క్:నెల రోజుల్లోపు డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదల నుంచి పోస్టింగ్ ఉత్తర్వుల జారీ వరకు ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు.

- మిగతా 2లో



## బీచ్‌లో విషాదం.. ఎనిమిది మంది విద్యార్థుల మృతి

పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విహారయాత్రలో భాగంగా బీచ్‌కు వెళ్లిన విద్యార్థుల్లో ఎనిమిది మంది నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుణె జిల్లాలోని ఓ ప్రైవేట్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన విద్యార్థులు, సిబ్బంది రాయ్‌గఢ్ జిల్లాలోని దివేఅగర్ బీచ్‌కు పిక్నిక్‌కు వెళ్లారు. వీరిలో 25 మంది బాలురు, 17 మంది బాలికలు, ఆరుగురు ఉపాధ్యాయులు సహా మొత్తం 48 మంది ఉన్నారు. ఈ క్రమంలోనే సముద్రంలో దిగిన ఎనిమిది మంది విద్యార్థులు నీటి

- మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లు: టీడీపీ, వైసీపీలపై విజయసాయి రెడ్డి తీవ్ర విమర్శలు

- స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను రద్దు చేసిన హైకోర్టు
- 50 శాతం కోటా పరిమితిని దాటవద్దన్న సుప్రీం నిబంధనను గుర్తు చేసిన న్యాయస్థానం
- బీసీలను టీడీపీ, వైసీపీ మోసం చేస్తున్నాయన్న విజయసాయి



పెన్ పవర్ డెస్క్:బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలుగుదేశం, వైసీపీ నాటకాలాడుతున్నాయని, ఓట్ల కోసం బీసీలను మోసం చేస్తున్నాయని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి

- మిగతా 2లో

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కు కొత్త బాస్..

### ఎండీ, సీఈవోగా అనుప్ బగ్చీ నియామకం




- ప్రస్తుత సీఈవో శశిధర్ జగదీశన్ స్థానంలో నియామకం
- అక్టోబర్ 27 నుంచి మూడేళ్ల పాటు పదవిలో కొనసాగింపు
- బగ్చీ నియామకానికి ఆమోదం తెలిపిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- గతంలో ఐసీఐసీఐ గ్రూప్‌లో కీలక పదవుల్లో పనిచేసిన అనుభవం

- మిగతా 2లో




## ఫిల్మ్ ఛాంబర్‌లో హైడ్రామా

### ఫెడరేషన్ పెద్దలతో జానీ మాస్టర్ భార్య సుమలత వాగ్వాదం..

- ఫిల్మ్ ఛాంబర్ వద్ద సుమలత తీవ్ర వాగ్వాదం
- సమావేశంలోకి తనను అనుమతించకపోవడంపై ఆగ్రహం
- సుమలత నాయకత్వంలోని కార్యవర్గాన్ని రద్దు చేసిన ఫెడరేషన్
- అక్టోబర్ 18న డాన్సర్స్ అసోసియేషన్‌కు కొత్త ఎన్నికల ప్రకటన
- జానీ మాస్టర్‌పై సహాయ నిరాకరణ కొనసాగిస్తున్నట్లు స్పష్టీకరణ

- మిగతా 2లో

## రిత్రకు జీవం: నిజాంలు నీళ్లు తాగిన బావికి హైడ్రా పునరుజ్జీవం

- పాతబస్తీలోని చారిత్రక బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు కింద ఉన్న పురాతన బావి
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో హైడ్రా ఆధ్వర్యంలో పునరుద్ధరణ పనులు ప్రారంభం
- నిజాంల కాలంలో ఔషధ గుణాలున్న నీటిని అందించిన బావిగా ప్రత్యేక గుర్తింపు
- వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపకల్పన

- మిగతా 2లో



## కావాలంటే ఇప్పుడే నన్ను అరెస్ట్ చేసుకోండి: ఫడ్నవీస్‌కు అభిజీత్ దీప్కే సవాల్




- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ దేశద్రోహి అని ఆరోపణ
- అక్టోబర్ 2 నుంచి ముంబైలో ఆందోళనలకు పిలుపు
- పోలీసుల అనుమతి అవసరం లేదని స్పష్టం

పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌పై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అక్టోబర్ 2 నుంచి తమ పార్టీ తలపెట్టిన ఆందోళనల నేపథ్యంలో, వ్యూహాత్మక తప్పులు చేయవద్దని ఆయన ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు. ? కావాలంటే తనను ఇప్పుడే అరెస్ట్ చేయాలని ఆయన సవాల్ విసిరారు.గురువారం ముంబైలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీప్కే మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ)

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్ఛర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు. 1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో డీఎస్సీ 2.0

- మొదటి పేజి తరువాయి

ఏపీ రిక్రూట్‌మెంట్ మోడల్‌ను దేశం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని, ఇతర రాష్ట్రాలు మన విధానాలను అనుసరించేలా సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు.

పాఠశాల విద్యలో కీలక సంస్కరణలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. బడి మానేసే పిల్లల సమస్యపై సింగపూర్ హోంమంత్రి షణ్ముగం చేసిన సూచనలను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో 'జీరో డ్రాప్ అవుట్ మిషన్' చేపట్టాలని సూచించారు. డ్రాపౌట్ల నివారణలో సమాజంలోని పెద్దలను, స్థానిక ప్రముఖులను భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఉన్నత విద్యారంగంపై కూడా సమీక్షించిన లోకేశ్, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ, ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిందని, డిసెంబరులో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో రాత పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. రాష్ట్రంలో పలు ప్రతిష్ఠాత్మక ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని, వాటికి అవసరమైన భూమిని గుర్తించాలని మంత్రి సూచించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో విశాఖపట్నంలో పబ్లిక్ లైబ్రరీ భాగస్వామ్యంతో ఒక ప్రతిష్ఠాత్మక గ్రంథాలయాన్ని నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కావాలంటే ఇప్పుడే నన్ను అరెస్ట్ చేసుకోండి: ఫడ్నవీస్‌కు అభిజీత్ దీప్కే సవాల్

- మొదటి పేజి తరువాయి

జ్ఞానేశ్ కుమార్‌ను "దేశద్రోహి"గా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ఆయన తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించారని, వారంతా రోడ్లపైకి వస్తే జ్ఞానేశ్ కుమార్ బాస్‌ల రాజీనామాను కూడా ప్రజలు డిమాండ్ చేస్తారని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేక సవరణ జాబితాను నిలిపివేసి, 2005 ఓటర్ల జాబితాతోనే ఎన్నికలు నిర్వహించాలని దీప్కే డిమాండ్ చేశారు. ఆందోళనకారులను మూడు రోజుల పాటు జైల్లో పెడతామన్న ఫడ్నవీస్ వ్యాఖ్యలపై స్పందిస్తూ, "నన్ను మూడు రోజులు కాదు, మూడు నెలల పాటు జైల్లో పెట్టండి, నేను మళ్లీ మళ్లీ వీధుల్లోకి వస్తూనే ఉంటాను" అని అభిజీత్ దీప్కే ఘాటుగా బదులిచ్చారు. నిరసనలకు పోలీసుల అనుమతి అవసరం లేదని, స్వాతంత్ర్య పోరాట సమయంలో మహాత్మా గాంధీ బ్రిటిష్ వారి అనుమతి అడగలేదని గుర్తుచేశారు. "శివాజీ పార్కులో ఫడ్నవీస్ ఓట్ల కోసం సభ నిర్వహించగలిగినప్పుడు, మేమెందుకు అదే వేదికపై నిరసన తెలపకూడదు?" అని ఆయన ప్రశ్నించారు. అక్టోబర్ 4న ప్రతిపక్షాలు నిర్వహించే ఉమ్మడి ఆందోళనకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని దీప్కే ప్రకటించారు. తాను దేశవ్యాప్త పర్యటనలో ఉన్నప్పటికీ, సీజేపీ కార్యకర్తలు ముంబైలో భారీ సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. తన రూ. 30,000 విలువైన బూట్లపై వస్తున్న విమర్శలపై స్పందిస్తూ, తనకు స్తోమత ఉన్నందున వాటిని కొనుగోలు చేశానని, అదొక ఫ్యాన్ మూమెంట్ మాత్రమేనని కొట్టిపారేశారు.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం

- మొదటి పేజి తరువాయి

వారి కష్టాలు తీర్చడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు.

**అమరావతి జోలికెళితే మసైపోతారు!**

రాజధాని అమరావతి, జీవనాడి పోలవరం ప్రాజెక్టులను గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నాశనం చేసిందని చంద్రబాబు ఆరోపించారు. "సైబరాబాద్‌ను నిర్మించిన అనుభవంతో అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనుకుంటే, అధికారంలోకి రాగానే మూడు రాజధానులంటూ నాటకాలకు తెరలేపారు. అమరావతిని ఎడారి, శ్మశానం అంటూ సర్వనాశనం చేశారు. కానీ రైతుల త్యాగాలు, ముక్కోటి దేవతల ఆశీస్సులతో అమరావతి నిలబడింది. ఇకపై అమరావతిని ఒక్క ఇంచు కూడా ఎవరూ కదిలించలేరు. ఆ ప్రయత్నం చేస్తే మసి అయిపోతారు" అని తీవ్రంగా హెచ్చరించారు. అదేవిధంగా, పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను గోదావరిలో ముంచేశారని, తాము మళ్లీ దాన్ని బాగుచేసి వచ్చే ఏడాది మార్చి నాటికి ఫేజ్-1 పూర్తి చేసి కృష్ణా నదికి నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతిపక్షంలో నిర్మాణాత్మక పోటీతత్వం ఉండాలి గానీ, గత ప్రభుత్వంలో కుట్రతత్వం మాత్రమే ఉందని చంద్రబాబు విమర్శించారు. "మేం పరిశ్రమలు తెస్తే, వాళ్లు పారిశ్రామికవేత్తలను తరిమికొట్టారు. ఇప్పుడు మళ్లీ పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. వ్యాన్‌పిక్ వంటి ప్రాజెక్టులను అవినీతితో నాశనం చేసి, ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకున్నారు. ఇప్పుడు సీబీఐ, ఈడీ కేసుల్లో ఇరుక్కున్నారు. మేం రోడ్లు వేస్తే వాళ్లు గుంతలు తవ్వారు. పట్టాదారు పాసుపుస్తకాలపై, సర్వే రాళ్లపై కూడా వాళ్ల బొమ్మలు వేసుకొని రూ. 800 కోట్లు దుర్వినియోగం చేశారు" అని ఆరోపించారు. వీటన్నింటినీ సరిచేసి, భూ సమస్యలకు బ్లాక్‌చైన్ టెక్నాలజీతో శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు.

**పాలనలో మార్పులు, అభివృద్ధి మంత్రం**

తాము కేవలం బటన్ నొక్కి డబ్బులు పంచే ప్రభుత్వం కాదని, ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు అన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా మార్గదర్శి కుటుంబాలు, బంగారు కుటుంబాల పేరిట ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. 'ఆరోగ్యం, ఆదాయం, ఆనందం' అనే మూడు సూత్రాలతో 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాన్ని ప్రజల భాగస్వామ్యంతో సాధిస్తామని చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.

**మోదీ, పవన్‌తో కలిసే హామీ ఇచ్చాం!**

2024 ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రజల వద్దకు వచ్చామని, రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తుచేశారు. ఆ నమ్మకంతోనే ప్రజలు కూటమికి 54% ఓట్లు, 94% సీట్లతో చారిత్రక విజయాన్ని అందించారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని తాము బాధ్యతగా స్వీకరించామని, ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకు అందరూ ప్రజలకు సేవకులే తప్ప పెత్తందారులు కాదని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీపై చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. రైల్వే స్టేషన్‌లో టీ అమ్మిన ఒక సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తి, తన సమర్థతతో దేశ ప్రధాని స్థాయికి ఎదిగారని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా మోదీ నిలిచారని పేర్కొన్నారు.

నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఎన్నో విజయాలు సాధిస్తోందని, ఆ అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. 2024లో లభించిన చారిత్రక తీర్పు వెనుక ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో ఉన్న మైత్రి కీలక పాత్ర పోషించిందని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కృష్ణప్రసాద్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# 34% బీసీ రిజర్వేషన్లు రద్దు!

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 104, 1065లను రద్దు చేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఈ జీవోలు ఉల్లంఘిస్తున్నాయని స్పష్టం చేసింది. ఆరు వారాల్లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు, వార్డుల పునర్విభజన, ఎన్నికల వాయిదా తదితర అంశాలపై దాఖలైన పలు పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించడం వల్ల మొత్తం రిజర్వేషన్ల కోటా 50 శాతాన్ని దాటుతోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్లు వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, రిజర్వేషన్లు 50 శాతం లోపే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ సదరు జీవోలను కొట్టివేసింది. అదే సమయంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేసింది. వార్డుల పునర్విభజన ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. 'సర్' ప్రక్రియ పూర్తయ్యాకే ఎన్నికలు జరపాలంటూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు, బీసీ జనాభా గణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలను కూడా కోర్టు కొట్టివేసింది. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సైతం తోసిపుచ్చింది. మొత్తం మీద ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడానికి హైకోర్టు నిరాకరించింది. కేవలం రిజర్వేషన్ల శాతాన్ని మాత్రమే సమీక్షించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో స్థానిక పోరుకు అడ్డంకులు తొలగిపోయాయి. అయితే, ఇప్పుడు ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎలా ముందుకు వెళుతుంది? కోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితికి లోబడి కొత్త ఫార్ములాను ఎలా రూపొందిస్తుంది? అనేది ఆసక్తికరంగా మారింది. కోర్టు ఆదేశాల మేరకు ఆరు వారాల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండటంతో ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెరిగింది.

# ఫిల్మ్ ఛాంబర్‌లో హైడ్రామా: ఫెడరేషన్ పెద్దలతో జానీ మాస్టర్ భార్య సుమలత వాగ్వాదం..

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మరో వివాదం రాజుకుంది. డాన్సర్స్ అసోసియేషన్‌లో నెలకొన్న విభేదాలు తారాస్థాయికి చేరాయి. గురువారం హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని ఫిల్మ్ ఛాంబర్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తెలుగు ఫిల్మ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ముఖ్య నాయకుల సమావేశం జరుగుతుండగా, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ భార్య సుమలత లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, ఆమెను లోనికి అనుమతించకపోవడంతో ఫెడరేషన్ పెద్దలతో ఆమె తీవ్ర వాగ్వాదానికి దిగారు. డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన తనను కీలక సమావేశానికి పిలవకపోగా, కనీసం లోపలికి కూడా రానివ్వకపోవడంపై సుమలత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫెడరేషన్ నాయకులు తమ సంఘం ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారంటూ ఫిల్మ్ ఛాంబర్ బయట ఆందోళన చేపట్టడంతో అక్కడ గందరగోళం ఏర్పడింది.

ఇదిలా ఉండగా, ఇటీవల డాన్సర్స్ అసోసియేషన్‌లో తలెత్తిన వివాదాల నేపథ్యంలో సుమలత నేతృత్వంలోని కార్యవర్గాన్ని రద్దు చేస్తున్నట్లు ఫెడరేషన్ ప్రకటించింది. అంతేకాకుండా, అక్టోబర్ 18న అసోసియేషన్‌కు కొత్తగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. అయితే, ఫెడరేషన్ తీసుకున్న ఈ ఏకపక్ష నిర్ణయం చట్టవిరుద్ధమని, తమను కావాలనే అణచివేస్తున్నారని సుమలత వర్గం ఆరోపిస్తోంది.

మరోవైపు, ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై గతంలో విధించిన 'సహాయ నిరాకరణ' నిర్ణయాన్ని కొనసాగిస్తున్నట్లు ఫెడరేషన్ తేల్చి చెప్పింది. ఈ పరిణామాలతో డాన్సర్స్ అసోసియేషన్ వివాదం మరింత ముదురుతోంది. ఫెడరేషన్ చర్యలపై న్యాయపరంగా పోరాడతామని సుమలత, జానీ మాస్టర్ మద్దతుదారులు హెచ్చరిస్తున్నారు.

# చరిత్రకు జీవం: నిజాంలు నీళ్లు తాగిన బావికి హైడ్రా పునరుజ్జీవం

హైదరాబాద్ నగరం అంటే కేవలం కాంక్రీట్ జంగిల్ కాదు, అడుగడుగునా చారిత్రక వైభవానికి, సాంస్కృతిక వారసత్వానికి నిలువుటద్దం. ముఖ్యంగా పాతబస్తీ గల్లీల్లో తిరిగితే శతాబ్దాల నాటి కథలు మనల్ని పలకరిస్తాయి. అలాంటి ఓ అద్భుతమైన చారిత్రక కట్టడానికి ఇప్పుడు పునరుజ్జీవం లభిస్తోంది. శివరాంపల్లిలోని 356 ఏళ్ల నాటి బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును ఇటీవలే పునరుద్ధరించి నగరానికి ఓ మణిహారంగా అందించిన 'హైడ్రా', ఇప్పుడు అదే చెరువు కింద ఉన్న ఓ పురాతన ఊట బావికి ప్రాణం పోస్తోంది. నిజాం నవాబులు సైతం ఔషధ గుణాలున్నాయని భావించి ఈ బావి నీరు తాగినట్టు చరిత్ర చెబుతోంది. అంతటి విశిష్టత కలిగిన ఈ బావి, కాలగర్భంలో కలిసిపోతున్న తరుణంలో హైడ్రా దీని పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది.

**సీఎం ఆదేశాలతో వేగంగా అడుగులు**

గత మార్చి 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఆ సమయంలోనే చెరువుకు ఆనుకుని ఉన్న ఈ చారిత్రక బావి ప్రాముఖ్యతను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీని చారిత్రక నేపథ్యాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి, తక్షణమే బావిని పునరుద్ధరించాలని ఆదేశించారు. దీంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. చెరువు అభివృద్ధి పనులను విజయవంతంగా పర్యవేక్షించిన 'విమోస్ టెక్నోక్రాట్స్' సంస్థకే ఈ బావి పునర్నిర్మాణ బాధ్యతలను కూడా అప్పగించారు. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతుండగా, మరో రెండు, మూడు నెలల్లో ఈ బావి పూర్వ వైభవాన్ని సంతరించుకోనుంది.

**ఘనమైన చరిత్ర.. మరుగునపడిన వైభవం**

ఒకప్పుడు వంద ఎకరాల్లో విస్తరించిన బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు, కాలక్రమేణా కబ్జాలకు గురై కేవలం 4 ఎకరాలకు పరిమితమైంది. దీనిపై దృష్టి సారించిన హైడ్రా, హెచ్‌ఎండీఏ లెక్కల ప్రకారం 17 ఎకరాల భూమిని ఆక్రమణల నుంచి విడిపించి చెరువుకు జీవం పోసింది. ఈ చెరువు కింద 1.50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఊట బావికి కూడా అంతే ఘనమైన చరిత్ర ఉంది. మూడవ నిజాం సికందర్ జా పాలనలో (సుమారు 1770) ప్రధానమంత్రిగా ఉన్న నవాబ్ రుక్న్-ఉద్-దౌలా పేరు మీదుగా ఈ చెరువును నిర్మించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. చెరువు పరిసరాల్లోని ఔషధ మొక్కల వేర్ల నుంచి ప్రవహించే నీరు, సహజ సిద్ధంగా వడపోతకు గురై ఈ బావిలోకి చేరేదని, అందువల్ల ఈ నీటికి అద్భుతమైన ఔషధ గుణాలుండేవని చరిత్రకారులు చెబుతారు. ఈ స్వచ్ఛమైన నీటిని నిజాం పాలకులు తాగేవారని, ఎడ్ల బండ్లపై సుదూర ప్రాంతాలకు, చివరకు లండన్‌కు కూడా తరలించినట్లు కథలు ప్రచారంలో ఉన్నాయి. కానీ కాలక్రమేణా ఈ బావి ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త, మట్టితో నిండిపోయి తన నీటి నిల్వ సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయింది.

**వారసత్వ సంపద పరిరక్షణే లక్ష్యం**

హైడ్రా ఈ బావి పునరుద్ధరణను కేవలం ఒక కట్టడాన్ని బాగుచేయడంగా కాకుండా వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనం అనే మూడు అంశాల సమన్వయంగా భావిస్తోంది. నిర్లక్ష్యానికి గురైన ఈ చారిత్రక సంపదను తిరిగి ప్రజలకు అందించి, భవిష్యత్ తరాలకు నగర జల నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని హైడ్రా అధికారులు తెలిపారు. బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు, దాని కింద ఉన్న ఔషధ గుణాల బావి.. ఇవి హైదరాబాద్‌లోని ప్రకృతి ఆధారిత వైద్య విధానాలకు, నీటి సంరక్షణ జ్ఞానానికి నిలువెత్తు సాక్ష్యాలు. ఈ పునరుద్ధరణతో ఆనాటి వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపించే ప్రయత్నం జరుగుతోంది.

# కూతురు రాజకీయ ఎంట్రీపై మంత్రి నారాయణ క్లారిటీ!

- మొదటి పేజి తరువాయి

అంటూ తనపై విమర్శలు చేస్తున్న వారిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాను ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. అంతకుముందు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి నారాయణ వివరించారు. గత రెండేళ్లలో రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో వేలాది మందికి శాశ్వత నివాస ధ్రువీకరణ పట్టాలు అందించామని చెప్పారు. నెల్లూరులో ఇప్పటికే 1,450 మందికి పట్టాలు ఇచ్చామని, త్వరలోనే మరో 1,250 మందికి అందిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# బీచ్‌లో విషాదం.. ఎనిమిది మంది విద్యార్థుల మృతి

- మొదటి పేజి తరువాయి

లోతు, ప్రవాహాన్ని అంచనా వేయలేక కొట్టుకుపోయారు. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన సహాయక బృందాలు.. ఎనిమిది మంది మృతదేహాలను వెలికితీశాయని పోలీసులు తెలిపారు.

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కు కొత్త బాస్..

దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీకి నూతన సారథి రానున్నారు. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా అనుప్ బగ్చీని నియమిస్తున్నట్లు బ్యాంక్ బోర్డు ప్రకటించింది. ప్రస్తుత ఎండీ, సీఈవో శశిధర్ జగదీశన్ స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. అనుప్ బగ్చీ నియామకంతో పాటు ఆయన వేతన ప్యాకేజీకి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అక్టోబర్ 1న ఆమోదం తెలిపింది. ఆయన 2026 అక్టోబర్ 27 నుంచి మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. బగ్చీ పదవీకాలం 2029 అక్టోబర్ 26న ముగుస్తుంది. ప్రస్తుత సీఈవో శశిధర్ జగదీశన్ పదవీకాలం 2026 అక్టోబర్ 26తో ముగియనున్న నేపథ్యంలో ఈ నియామకం ఖరారైంది. ఐఐటీ కాన్పూర్, ఐఐఎం బెంగళూరు పూర్వ విద్యార్థి అయిన అనుప్ బగ్చీకి బ్యాంకింగ్, ఆర్థిక రంగాల్లో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. గతంలో ఆయన ఐసీఐసీఐ గ్రూప్‌లో పలు కీలక పదవుల్లో పనిచేశారు. ప్రస్తుతం ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవోగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఐసీఐసీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, ఐసీఐసీఐ సెక్యూరిటీస్ ఎండీ, సీఈవోగానూ ఆయన సేవలందించారు. బ్యాంకింగ్ రంగంలో అపార అనుభవం కలిగిన బగ్చీ నాయకత్వంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మరింత పురోగతి సాధిస్తుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# బీసీ రిజర్వేషన్లు: టీడీపీ, వైసీపీలపై విజయసాయి రెడ్డి తీవ్ర విమర్శలు

- మొదటి పేజి తరువాయి

విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను హైకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కలిపి 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించేలా ఉన్నాయని పేర్కొంటూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలను హైకోర్టు కొట్టివేసింది. ఆరు వారాల్లోగా ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ తీర్పుపై విజయసాయి రెడ్డి స్పందిస్తూ... రెండు పార్టీలు ఇదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. "చట్టపరంగా నిలబడవని తెలిసి కూడా రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని దాటేలా ప్రభుత్వం జీవోలు ఇవ్వడం, ఆ తర్వాత దానికి వ్యతిరేకంగా వెనువెంటనే కోర్టుల్లో కేసులు వేయించడం వీరికి పరిపాటిగా మారింది" అని ఆయన ఆరోపించారు. ఈ విధంగా బీసీలను మభ్యపెట్టి, కోర్టు తీర్పులు రాగానే ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# అక్టోబర్ 2న స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానం జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ

**గుంటూరు, పెన్ పవర్,అక్టోబర్ 1:**
స్వచ్ఛత కార్యక్రమాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలనుప్రోత్సహించేందుకుప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు--2026 ప్రదాన కార్యక్రమం అక్టోబర్ 2న నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ తెలిపారు.
గురువారం మీడియాతో మాట్లాడుతూ 26 విభాగాల్లో నిర్వహించిన స్వచ్ఛత సర్వేలో ప్రతిభ కనబరిచిన విజేతలను ఎంపిక చేసినట్లు చెప్పారు.



గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, రైతు బజార్లు, వసతి గృహాలు తదితర విభాగాల్లో అవార్డులుఅందజేయనున్నట్లు వెల్లడించారు.అక్టోబర్ 2న మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సమక్షంలో విజేతలకు అవార్డులుప్రదానం చేయనున్నట్లు తెలిపారు.స్వచ్ఛత సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
ఏన్.టి.ఆర్ జిల్లా । కృష్ణా । గుంటూరు । పల్నాడు । బాపట్ల

# బీసీల రిజర్వేషన్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు -- సీఎం చంద్రబాబు



**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 01,**
బీసీలకు రాజకీయంగా సముచిత గుర్తింపు, రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రేపల్లెలో నిర్వహించిన సభలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ఆయన మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతికి ఎన్టీఆర్ పునాది వేస్తే, తాను కూడా వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేశానని తెలిపారు.
1995లో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించామని, గత వైసీపీ ప్రభుత్వం వాటిని 24 శాతానికి తగ్గించడంతో 16,800 మంది పదవులు కోల్పోయారని ఆరోపించారు. తిరిగి బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే, వైసీపీ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తూ అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు.



హైకోర్టు జీవోలను కొట్టివేయడంతో ఈ అంశంపై సుప్రీంకోర్టులో అప్పీల్కు వెళ్లనున్నట్లు ప్రకటించారు. బీసీలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అండగా నిలవడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.
మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పిస్తుంటే కూడా కొందరు విమర్శలు చేస్తున్నారని, కోర్టుల్లో కేసులు వేసి నియామకాలకు అడ్డంకులు సృష్టించారని అన్నారు. బీసీలకు నాయకత్వ అవకాశాలు కల్పిస్తూ, వారు రాజకీయంగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి బలసాని





**గుంటూరు, పెన్ పవర్,అక్టోబర్ 1:**
ప్రత్తిపాడు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ అన్నారు.
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడిగా నియమితులైన కళ్ళెం ప్రభాకర్ విజయవాడలోని పార్టీ కార్యాలయంలో బలసాని కిరణ్ కుమార్ను మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా బలసాని మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ హామీలు, పాలనకు సంబంధించిన అంశాలను ప్రజలకు సోషల్ మీడియా ద్వారా వివరించాలని సూచించారు. పార్టీ విజయమే లక్ష్యంగా సోషల్ మీడియా విభాగం చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో మాంసం, చేపల విక్రయాలు పూర్తిగా నిషేధిస్తున్నాము కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 01,**
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గాంధీ జయంతి రోజున మాంసం, చేపల విక్రయాలపై నిషేధం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. నగరంలోని మాంసం, చేపల విక్రయ దుకాణాలతో పాటు హోటళ్లు, రెస్టారెంట్లకు కూడా ఈ నిషేధ ఉత్తర్వులు వర్తిస్తాయని స్పష్టం చేశారు. నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ఇప్పటికే నగరపాలక సంస్థ సిఎంఓహెచ్ ద్వారా నగరంలోని అన్ని డివిజన్ల శానిటరీ ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే మాంసం, చేపల విక్రయ దుకాణానికి నిషేధానికి సంబంధించిన నోటీసులు అందించారని తెలిపారు. నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, వ్యాపారులు నగరపాలక సంస్థ ఆదేశాలకు సహకరించి నిషేధాన్ని పాటించాలని విజ్ఞప్తి చేశారు



# దేశంలోనే పింఛన్ల పంపిణీలో నూతన అధ్యాయం ఎంపీ రామకృష్ణ, ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 01,**
దేశంలోనే పింఛన్ల పంపిణీ చరిత్రలో రాష్ట్ర ప్రభుత్వం నూతన అధ్యాయాన్ని లిఖించిందని, ఇప్పటికే రూ.76 వేల కోట్లకుపైగా నిధులతో ఆర్థిక భద్రత కల్పించిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్, రాజ్యసభ సభ్యులు
భాష్యం రామకృష్ణ అన్నారు. శుక్రవారం పాత గుంటూరు కుమ్మరిబజార్ మెయిన్ రోడ్డులో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూటమి నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ఎంపీ రామకృష్ణ, ఎమ్మెల్యే నసీర్ పింఛన్లను స్వయంగా అందించారు. పింఛన్ల పంపిణీలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా ? సంతోషంగా ఉన్నారా ? అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పెద్ద కొడుకులా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకటో తేదీన పింఛన్లు అందిస్తూ ఆదుకుంటున్నారని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామకృష్ణ, ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వృద్ధులు, వితంతువుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కూటమి ప్రభుత్వం పెన్షన్లు పెంచినట్లు తెలిపారు. గత వైసీపీ



ప్రభుత్వంలో 40 వేల కోట్ల రూపాయల పింఛన్ల బకాయిలు పెట్టిందని గుర్తు చేశారు. అప్పటి బకాయిలను చెల్లించడంతోపాటు వికలాంగులు, వృద్ధులు, వితంతువుల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో సవాలక్ష కారణాలతో పింఛన్ల పంపిణీలో కోత



విధిస్తే కూటమి ప్రభుత్వంలో స్పౌజ్ పింఛన్లు అందిస్తున్నామన్నారు. తాజాగా నూతన పింఛన్ల మంజూరుకు దరఖాస్తుల సైతం స్వీకరించామని, త్వరలోనే లబ్ధిదారులకు అందించబోతున్నామని చెప్పడానికి సంతోషంగా ఉందని తెలిపారు. ఇది సంక్షేమ ప్రభుత్వమని, ప్రతి ఒక్కరు మనసారా ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థుల చదువు, సౌకర్యాలపై ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆకస్మిక తనిఖీ

**పెన్ పవర్,కృష్ణాజిల్లాపెనమలూరు, అక్టోబర్ 01**
విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుతున్నాయా లేదా అన్నది క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కోలవెన్ను ఎంపీపీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా ముచ్చటించిన ఎమ్మెల్యే. ఇప్పటివరకు చెప్పిన సిలబస్, పాఠ్యాంశాలపై విద్యార్థులను ప్రశ్నించారు, పాఠ్యాంశాలపై అవగాహనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల రిజిస్టర్లను పరిశీలించి నిర్వహణ తీరుపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు అందుతున్న తాగునీరు, మధ్యాహ్న భోజనం, వంటశాల నిర్వహణను పరిశీలించిన బోడె ప్రసాద్.ప్రతిరోజూ అందిస్తున్న మెనూ, భోజన నాణ్యతపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులు వినియోగించే బాత్రూంలను స్వయంగా పరిశీలించి పరిశుభ్రతను తనిఖీ చేశారు.
విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో విద్యా ప్రమాణాలతో పాటు పరిశుభ్రత, తాగునీరు, పోషకాహారం, మౌలిక సదుపాయాల నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాల వాతావరణాన్ని మెరుగ్గా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు చదువులో రాణించే విధంగా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.



# బీసీ రిజర్వేషన్ల అమలుకు సుప్రీంకోర్టు వరకు పోరాడతాం ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 01,**
బీసీ రిజర్వేషన్ల అమలుకు సుప్రీంకోర్టు వరకు వెళ్ళి పోరాడతామని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తన క్యాంపు కార్యాలయంలో మహిళా గ్రీవెన్స్ నిర్వహించి మహిళల నుంచి వినతులు స్వీకరించారు. మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను విని, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. లిఅనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందన్నారు.బీసీ రిజర్వేషన్ల అంశంపై దాఖలైన పిటిషన్లను కోర్టు కొట్టివేసి ఎన్నికలు యథావిధిగా కొనసాగించాలని స్పష్టం చేసిందని, అయినప్పటికీ బీసీలకు న్యాయం చేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలు కోసం అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం



కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, పేదల అభ్యున్నతికి టీడీపీ ఎప్పుడూ కట్టుబడి ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం కొందరు వక్రీకరించి మాట్లాడుతున్నారని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదన్నారు.మహిళా సాధికారత విషయంలో కూడా కూటమి ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ముందుకు



సాగుతోందన్నారు. మహిళలకు 33 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని కూటమి నాయకత్వం బహిరంగంగా ప్రకటించిందని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ అదే నిబద్ధతతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు.
రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని పొందుతోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి చెప్పారు.

# చేనేత వైభవానికి 'చేనేత బజారు' చేయూత క్రాఫ్ట్స్ కౌన్సిల్ సేవలు అభినందనీయం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, పెన్ పవర్, అక్టోబర్, 01,**
రాష్ట్ర చేనేత, హస్తకళల వైభవాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు నేత కార్మికులు, కళాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. విజయవాడలోని పీవీపీ స్క్వేర్ మాల్లో క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సీసీఏపీ)



ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేనేత బజారును గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. ఆయన సతీమణితో పాటు సీసీఏపీ కార్యదర్శి ఎస్.రంజన, వైస్ ఛైర్పర్సన్ బి.సుజాత తదితరులతో కలిసి ప్రారంభించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 1 నుంచి 4వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఈ బజారు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత, హస్తకళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ముఖ్యంగా యువతలో చేనేత, హస్తకళలపై అవగాహన పెంచి, మన సంప్రదాయ కళలను భావితరాలకు అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. చేతివృత్తులు, చేనేత వస్త్రాల సుస్థిర అభివృద్ధి కోసం ఎలాంటి లాభాపేక్షా లేకుండా క్రాఫ్ట్స్ కౌన్సిల్ కృషిచేస్తోందన్నారు. చేనేత కార్మికులు, హస్తకళాకారుల సంక్షేమం, డిజైన్ అభివృద్ధి, శిక్షణ, మార్కెటింగ్ తదితరాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.



వెంకటగిరి, పొందూరు, పెడన తదితర ప్రాంతాల చేనేత వస్త్రాలతో పాటు సంప్రదాయ కళాకృతులను ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. చేనేత, హస్తకళల పరిరక్షణ, ప్రోత్సాహానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలో విజయవాడలో జాతీయ సరస్ అజీవిక మేళా జరగనుందని వెల్లడించారు. కొండపల్లి, ఏటికొప్పాక వంటి అపురూప కళా సంపద పరిరక్షణకూ విశేష కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు చేనేత బజారును సందర్శించి చేనేత వస్త్రాలు, హస్తకళా ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా నేత కార్మికులు, కళాకారులకు చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో సీసీఏపీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి బలసాని





**గుంటూరు, పెన్ పవర్,అక్టోబర్ 1:**
ప్రత్తిపాడు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ అన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడిగా నియమితులైన కళ్ళెం ప్రభాకర్ విజయవాడలోని పార్టీ కార్యాలయంలో బలసాని కిరణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా బలసాని మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ హామీలు, పాలనకు సంబంధించిన అంశాలను ప్రజలకు సోషల్ మీడియా ద్వారా వివరించాలని సూచించారు. పార్టీ విజయమే లక్ష్యంగా సోషల్ మీడియా విభాగం చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాఠశాలలనిర్వహణలోనిర్లక్ష్యంసహించ స్టాల్ గర్ల్స్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**గుంటూరు:పెన్ పవర్, అక్టోబర్, 01,**
పిల్లలు చదువుకునే పాఠశాలలు దేవాలయాలతో సమానమని, వాటి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. గురువారం నగరంపాలెంలోని స్టాల్ గర్ల్స్ హైస్కూల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినుల హాజరు, తరగతి గదులు, మౌలిక వసతులను పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థినులు తరగతి గది లేక బయట కూర్చొని చదువుకోవడం, పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండడం, కంప్యూటర్ ల్యాబ్ శిథిలావస్థకు చేరడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినులకు వెంటనే ప్రత్యేక తరగతి గదులు కేటాయించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.పాఠశాల నిర్వహణలో యాజమాన్యం బాధ్యతగా వ్యవహరించాలని, బాలికల భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఎమ్మెల్యే సూచించిన సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ హామీ ఇచ్చారు. వారం రోజుల తర్వాత మరోసారి పాఠశాలను సందర్శించి పనుల పురోగతిని పరిశీలిస్తామని గళ్ళా మాధవి తెలిపారు.

## పెన్షన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, పెన్ పవర్, అక్టోబర్, 01,**
స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు అనుగుణంగా పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు, పేదరిక నిర్మూలనకు ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల ఫలాలను అర్హుల ఇంటివద్దకే అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం విజయవాడ అర్బన్, మధురానగర్ లో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్న వారు వాటిని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. జిల్లాలో 2,23,883 మంది లబ్ధిదారులకు రూ. 86.59 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, ఇతర లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఇంటిదగ్గరే పెన్షన్లు అందిస్తున్నట్లు వివరించారు. పంపిణీ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలకుబదులుగా బ్యాలెట్‌తో ఎన్నికలు నిర్వహించాలి..సీపీఐ జంగాల అజయ్‌కుమార్




**గుంటూరు, పెన్ పవర్,అక్టోబర్ 1:**
ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థను పరిరక్షించేందుకు ఎన్నికల విధానంలో పారదర్శకత, విశ్వసనీయత ఉండాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. గుంటూరులోని సీపీఐ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలను ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు.ప్రజల ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమని, ఆ ఓటు హక్కుపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగే విధంగా ఎన్నికల ప్రక్రియ ఉండాలని ఆయన అన్నారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఓటర్ల హక్కులను కాపాడటంతో పాటు ఓటు హక్కు దుర్వినియోగానికి అవకాశం లేకుండా ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ఓటుతో ప్రభుత్వాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు ఎటువంటి అనుమానాలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ప్రజలు చైతన్యవంతులై ఐక్యంగా ఉద్యమించాలని జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## పీఆర్సీ చైర్మన్ నియామకంపై ఏపీ ఎన్జీజీవో సంఘం హర్షం ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్



**విజయవాడ, పెన్ పవర్, అక్టోబర్, 01,**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన 12వ వేతన సవరణ సంఘం చైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి దినేష్ కుమార్‌ను ప్రభుత్వం నియమించడం పట్ల ఏపీ ఎన్జీజీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి వి రమణ హర్షం వ్యక్తం చేశారు. దినేష్ కుమార్ నియామకంతో వేతన సవరణ ప్రక్రియ ముందుకు సాగేందుకు మార్గం సుగమమైందని ఆయన గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.గతంలో 12వ వేతన సవరణ సంఘం చైర్మన్‌గా నియమితులైన డా. మన్మోహన్ సింగ్ రాజీనామా అనంతరం ఖాళీగా ఉన్న చైర్మన్ పదవిని ప్రభుత్వం భర్తీ చేయడం ఉద్యోగులకు సంబంధించిన వేతన సవరణ ప్రక్రియకు
ప్రాధాన్యతనిచ్చినట్లు భావిస్తున్నామని విద్యాసాగర్ తెలిపారు. సెప్టెంబర్ 5న ముఖ్యమంత్రి ఇచ్చిన అన్ని హామీలకు 25 రోజుల్లోనే ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని, ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఏపీ ఎన్జీవో సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల వేతన సవరణ, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఎన్జీజీవో సంఘం, ఏపీ జేఏసీ నిరంతరం ప్రభుత్వంతో చర్చిస్తూ, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కృషిచేశాయని విద్యాసాగర్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, జారీచేసిన ఉత్తర్వులు పూర్తిస్థాయిలో అమలయ్యేలా కూడా సంఘం తరపున నిరంతరం కృషిచేస్తూ కృషిచేస్తామని స్పష్టం చేశారు. పీఆర్సీ చైర్మన్ నియామకంతో వేతన సవరణకు సంబంధించిన తదుపరికార్యాచరణత్వరితగతిన ప్రారంభమవుతుందని ఆశిస్తున్నామని, ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించడం,అవసరమైన సమాచారాన్ని సేకరించడం, పరిశీలన తదితర ప్రక్రియలు వేగంగా సాగుతాయని విద్యాసాగర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ ఆధారంగా వేతన సవరణ ప్రక్రియ తొందరగా ముగియాలని కోరుకుంటున్నామని తెలిపారు. నాలుగు లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ప్రభుత్వం ఎడిషనల్ కోటమ్మ పెన్షన్ ని పునరుద్ధరించటం వల్ల ఎంతో సంతోషంగా ఉన్నారని వారికి కూడా ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు.హెల్త్ కార్డు అంశంలో కూడా ప్రతి నెల 36 కోట్లు జమ చేయడం వల్ల హెల్త్ కార్డులు పై నాణ్యమైన సేవలు అందించడానికి పడుతుందని, అలాగే రిఫరల్ హాస్పిటల్స్ కు ఉంచిన పాత బాకీలను కూడా క్లియర్ చేయాలని కోరారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.ఉద్యోగుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి ఉద్యోగుల తరపున ఏపీ ఎన్జీవో సంఘం తన కృషిని నిరంతరం కొనసాగిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి వి రమణ స్పష్టం చేశారు.

## నైపుణ్యాభివృద్ధితోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్ త్రిపురమల్లు అరుణ్ కుమార్




**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 01,**
విద్యతో పాటు నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటేనే ఉద్యోగఅవకాశాలుమెండుగా ఉంటాయని, విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే దిశగా విద్యాబోధన జరగాలని ప్రముఖ వ్యాపారవేత్త, సేవా తత్పరులు త్రిపురమల్లు అరుణ్ కుమార్ పేర్కొన్నారు.
ఈనెల 1వ తేదీన గుంటూరు నల్లపాడు లోని ఎం బి టి ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రాంగణంలో 4 నీటి శుద్ధి యంత్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగాజరిగింది.ముఖ్యఅతిథిగాహాజరైన త్రిపురమల్లు అరుణ్ కుమార్ ప్రసంగిస్తూ విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు గాను నాలుగు శుద్ధ జల యంత్రాలను విరాళంగా అందించడం జరిగిందని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు సినీ కథానాయకులు, రాజకీయ నాయకులను అనుకరిస్తూ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా చదువులపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ మూడేళ్లు కష్టపడి చదివితే భవిష్యత్తు సుందరంగా గా ఉంటుందని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య తో విద్యార్థులుతల్లిదండ్రులతో పాటు దేశానికి కూడా భారంగా మారకూడదని తెలిపారు.
జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గుంటూరు నగరంలో స్వచ్ఛంద సేవా సంస్థలను, సామాజికవేత్తలను, సేవా తత్పరులను సమన్వయపరచుకుంటూపలువైవిధ్యమైనకార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో విద్యార్థులు సైతం చురుగ్గా పాల్గొనడం శుభపరిణామం అన్నారు. సేవారంగంలో ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తున్నత్రిపురమల్లుఅరుణ్‌కుమార్అభినందనీయులు, ఆదర్శప్రాయులని తెలిపారు. నిధుల లేమి సేవా సంస్థలకు ప్రతిబంధకంగా మారకూడదని, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సాయంతో పాటు సమయ దానం కూడా చేయాలని కోరారు.
మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోలూరి వీరారెడ్డి ప్రసంగిస్తూ తమ సంస్థ ఆధ్వర్యంలో విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులు నైపుణ్యాలను, నైతిక విలువలను పెంపొందించేలా వ్యక్తిత్వ వికాస నిపుణులచే శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు నగరంలో వరుసగా మూడో ఏడాది ఎన్ఎంఎంఎస్ శిక్షణ తరగతులునిర్వహించటంసంతోషకరమని పేర్కొన్నారు. ఎం బి టి ఎస్ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్ తాళ్లూరి శేఖర్ ప్రసంగిస్తూ తమ కళాశాల అవసరార్థం నాలుగు వాటర్ ప్యూరిఫైయర్స్ అందజేసిన త్రిపురమల్లు అరుణ్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు రానున్న రోజుల్లో సామాజిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని సమాజాభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ఎం బి టి ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు టి.ఉమామహేశ్వరరావు చొరవ తీసుకుని 75 వేల రూపాయల విలువ చేసే శుద్ధ జల యంత్రాల అవసరాన్ని గమనించి 1300 మంది విద్యార్థులకు రక్షిత మంచినీటిని అందించడానికి కృషి చేయడం అభినందనీయమని అతిథులందరూ వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మానవత కార్యవర్గ సభ్యులు సూరం నారాయణరెడ్డి, మేకల రామారావు, డైరెక్టర్ నల్లమోతు సాంబశివరావు, నేస్తం సహ వ్యవస్థాపకులు తమ్మా ధనుంజయ రెడ్డి, ఎం బి టి ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విభాగాధిపతులు పి. అనురాధ, డాక్టర్ జి.వి. సురేష్, డాక్టర్ సి. హెచ్. మోసెస్ అరవింద్, అధ్యాపక సిబ్బంది డాక్టర్ కె. శ్రీవల్లి రాణి, మహమ్మద్ అలీ, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల రక్షణ, గౌరవం, సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటోంది జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, పెన్ పవర్, అక్టోబర్, 01,**
వయోవృద్ధులు సమాజానికి అమూల్య సంపద అని, వారి జీవిత అనుభవాలు భావితరాలకు ఎంతో విలువైన మార్గదర్శకాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వయోవృద్ధులు ఎలాంటి పరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని, వారి రక్షణకు చట్టపరమైన రక్షణలు ఉన్నాయనితెలిపారు.అంతర్జాతీయవయోవృద్ధుల దినోత్సవాన్నిపురస్కరించుకుని ఎన్‌టీఆర్ జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖఆధ్వర్యంలో జిల్లాస్థాయి కార్యక్రమాన్ని గురువారం విజయవాడబందర్‌లాకులలోనిస్వాతంత్ర్యసమరయోధుల భవనంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. డీసీపీ కేజీవీ సరిత, రెండో అదనపు జిల్లా జడ్జ్ ఎం.సునీల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్ధులకు అన్ని విధాలాసహాయసహకారాలుఅందిస్తోందనిపేర్కొన్నారు. పిల్లలుతమ తల్లిదండ్రులను గౌరవించాలని.. వారిపట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని సూచించారు. వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యం లేదా చట్టవిరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. వయోవృద్ధుల జీవితానుభవాలు కుటుంబానికి, నేటి తరానికి, సమాజానికి ఎంతో విలువైనవని పేర్కొన్నారు. డీసీపీ కేజీవీ సరిత మాట్లాడుతూ వయోవృద్ధులు భావితరాలకు మార్గదర్శకులని, వారి అనుభవాలు సమాజానికి ఎంతో విలువైనవని తెలిపారు. వయోవృద్ధుల భద్రత, గౌరవం, సంక్షేమానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా 80 నుంచి 100 సంవత్సరాల వయసున్న పలువురు వయోవృద్ధులతో పాటు వృద్ధాశ్రమాల నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. జిల్లా వయోవృద్ధుల సంఘాలు, వృద్ధాశ్రమాలకు చెందిన సుమారు 200 మంది వయోవృద్ధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఎన్‌టీఆర్ జిల్లా విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వాడ్రేవు కామరాజు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు వేమూరి బాబూరావు, కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా మోతే శేషగిరి నియామకం చెరుకూరి తిరుపతిరావు



**గుంటూరు: పెన్ పవర్, అక్టోబర్, 01,**
భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా గుంటూరు జిల్లానూతన అధ్యక్షుడిగా మోతే శేషగిరిని నియమించారు. గుంటూరులోని బీజేపీ జిల్లా కార్యాలయం వాజ్‌పేయి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఈ నియామకం చేపట్టారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగుల గోపి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు కలిసి మోతే శేషగిరికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శేషగిరి మాట్లాడుతూ జిల్లాలో ఓబీసీ మోర్చాను బలోపేతం చేయడంతో పాటు సీనియర్ నాయకులను కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జోనల్ ఇన్‌చార్జి తుల్లిమిల్లి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చరక కుమార్ గౌడ్, రాష్ట్ర మీడియా కన్వీనర్ రాకేష్ జీ, హేమసుందర్, ఇంటూరి బాబ్జి నంద, అనుమోలు ఏడుకొండల గౌడ్, కామేపల్లి వెంకటేశ్వర్లు,మల్లెలగోపి, ధవళేశ్వరపు వెంకటరమణ, కొత్తపల్లి శ్రీనివాసరావు, పేరేచర్ల గోపి, పోతురాజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని మోతే శేషగిరికి అభినందనలు తెలిపారు.

# కీర్తి, వైభవం, ప్రతిష్ట ఒంగోలు సొంతం : ప్రత్తిపాటి.

## ఒంగోలు జాతి అంటే బ్రెజిల్ తో పాటు ప్రపంచ దేశాలలో ఎంతో ఖ్యాతిని గడించింది : ప్రత్తిపాటి.

**-ఒంగోలు 150 వసంతోత్సవాలలో పాల్గొన్న ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 01:**

ఒంగోలు నగరంలో అత్యంత వైభవంగా జరుగుతున్న 150వసంతోత్సవాలలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు , ప్రజా ప్రతినిధులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల నృత్య, కళా కథనాలను వీక్షించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.

ఎంతో చరిత్ర కలిగినటువంటి ఒంగోలు మున్సిపాలిటీకి ఒక పండుగ నిర్వహిస్తున్న జనార్దన్ కి, వేదికను అలంకరించిన కూటమి నాయకులు, ముందు ఉన్నటువంటి ఈ 150 వసంత ఉత్సవాల్లో



పాల్గొనడానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్తిపాటి శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు జిల్లాలోనే పుట్టి పెరిగి, ఈరోజు ఒంగోలు జిల్లా యొక్క ఖ్యాతిని ఈ రాష్ట్రంలో ఉన్నత స్థానానికి తీసుకెళ్లినటువంటి ఈ వేదిక ఒక గొప్ప ఖ్యాతి గడించింది ఆయన అన్నారు.

ఒంగోలు జాతి ఒంగోలు గిత్త అంటే ప్రపంచ దేశాల్లో బ్రెజిల్లో మనకన్నా పెద్ద ఎత్తున ఒంగోలు జాతిని వాళ్లు పెంచి పోషించి దానిమీద ప్రపంచ స్థాయిలో ఆదాయాన్ని పెంచినటువంటి ఘనత కూడా బ్రెజిల్ దేశస్తులకు మన ఒంగోలు గిత్తల ద్వారానే వచ్చిందన్నారు.ప్రకాశం జిల్లా నుంచి అనేక రంగాల్లో ఖ్యాతి గడించినటువంటి మహానీయులు ప్రకాశం పంతులు దగ్గర నుంచి అనేక రంగాల్లో స్ఫూర్తి పొందేటటువంటి నాయకులు ఒంగోలు జిల్లా నుంచి వచ్చారు. జనార్దన్ తాత దామచర్ల ఆంజనేయులు , ఆనాటి నుంచి ఈనాటి వరకు వారి కుటుంబం ఒంగోలులో ఒక గొప్ప చరిత్ర సృష్టించింది.

# పెద్దఎత్తున సంక్షేమం అందిస్తోన్న ఏకైక నాయకుడు చంద్రబాబే : ప్రత్తిపాటి

## ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉంటానన్న మాటకు చంద్రబాబు కట్టుబడ్డాడు.

**-ఆర్థిక భరోసాతో పాటు, పేదల్లో ఆత్మస్థైర్యం, విశ్వాసం పెంచారు.**

**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, అక్టోబర్ 01:**

ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా అండగా ఉంటానన్న మాటకు ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడ్డారని, పేదల సేవలో పేరిట ప్రతినెలా 1వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తూ పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారిలో ఆత్మస్థైర్యం, విశ్వాసం పెంచుతున్నారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

గురువారం ఆయన నియోజకవర్గంలో పలు గ్రామాలు, వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. తొలుత పట్టణంలోని 13, 17 వార్డుల్లో, పేదలోసేవలో పాల్గొన్న ప్రత్తిపాటి.

చిలకలూరిపేట మండలం కోమటినేని వారి పాలెం, గంగన్న పాలెం, నాదెండ్ల మండల కేంద్రంలో పేదల ఇళ్లకు వెళ్లి, స్వయంగా సామాజిక పింఛన్లు పంపిణీ చేసి, లబ్ధిదారులతో మాట్లాడారు. పింఛన్లు అందించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**ప్రజల్ని ఆదుకోవడంలో చంద్రబాబు వెనకడుగు వేయడం లేదు.**

దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా



పెద్ద ఎత్తున సంక్షేమం అమలు చేస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు మాత్రమేనని, ఆర్థిక సమస్యలున్నా.. ప్రజల్ని ఆదుకోవడంలో ఆయన వెనకడుగు వేయడం లేదని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రాన్ని ప్రపంచం గర్వించేలా అన్నిరంగాల్లో నంబర్ 1 గా నిలపాలన్న లక్ష్యసాధన కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఏపీలో అమలవుతున్న సంక్షేమం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది అని చెప్పడం ఎంతమాత్రం అతిశయోక్తి కాదన్నారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీని దేశంలోనే మేటిగా నిలిపారన్నారు. పథకాల అమలైనా, అభివృద్ధి నిర్మాణాలైనా, సాగునీటి ప్రాజెక్టుల పనులైనా కూటమి ప్రభుత్వం వచ్చాకే ఊపందుకున్నాయని, జగన్ ప్రభుత్వంలో భూతద్దంలో వెతికినా ఎక్కడా మచ్చుకైనా ప్రజలకు అభివృద్ధి కనిపించలేదని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, నియోజకవర్గ అబ్జర్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, గట్టా హేమ, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, సయ్యద్ వహబ్, గంగా శ్రీనివాసరావు, పిల్లి కోటేశ్వరరావు, పిల్లి లెనిన్, మచ్చా వెంకటేశ్వర్లు, తోకల్ వెంకటేశ్వర్లు, బీడింగ్ కరిముల్లా, తన్నీరు పుల్లారావు, షేక్ నాగుూరా, తుపాకుల అప్పారావు, కుంబా నాగేశ్వరరావు, మన్నం శివయ్య, అరిగెలా కోటి, ఉమామహేశ్వరరావు, కుమార్, పిచ్చయ్య, మామిల్లపల్లి చందు, నల్లమోతు హరిబాబు, పూర్ణయ్య, సూరి బాబు, వేములపల్లి బసవయ్య, వెంకటేశ్వర్లు, వేములపల్లి శరత్, అనిల్, వెంకయ్య, టీడీపీ నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతలో భాగంగా హంసలదీవిలో ఏపీజీబీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం.

**అవనిగడ్డ పెన్ పవర్ అక్టోబర్ 1 హంసలదీవి(బీచ్ క్లీనింగ్ ):**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (APGB) ప్రాంతీయ కార్యాలయం, గుడివాడ ఆధ్వర్యంలో, కోడూరు శాఖ మార్గదర్శకత్వంలో మరియు అటవీ శాఖ సహకారంతో హంసలదీవిలో విజిలన్స్ అవగాహన మరియు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రాంతీయ మేనేజర్ శ్రీ కె.ఆంజనేయులు గారు,ర్. జగదీశ్ కుమార్ గారు(రీజినల్ విజిలన్స్ ఆఫీసర్ ),ప్రాంతీయ కార్యాలయానికి చెందిన సీనియర్ మేనేజర్లు, కోడూరు శాఖ మేనేజర్ శ్రీ వినయ్ గారు, స్థానిక శాఖల మేనేజర్లు శ్రీ పవన్, శ్రీ అశోక్ సాయి, శ్రీ ప్రదీప్ కుమార్ గారు తదితరులతో పాటు మొత్తం 50 మంది ఏపీజీబీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

హంసలదీవి బీచ్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంపొందించడం వంటి కార్యక్రమాల్లో బ్యాంకు




సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. బ్యాంకింగ్ సేవలకే పరిమితంకాకుండా, సమాజం మరియు పర్యావరణం పట్ల తమ సామాజిక బాధ్యతను నిర్వర్తించడంలో ఏపీజీబీ ఎల్లప్పుడూ ముందుంటుందని

ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు.

కార్యక్రమంలో ఏపీజీబీ సిబ్బంది చూపిన ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని అటవీ శాఖ అధికారులు అభినందించారు. ఇంత పెద్ద సంఖ్యలో ఏపీజీబీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, ఇలాంటి స్వచ్ఛతా కార్యక్రమంలో చురుకైన భాగస్వామ్యం చూపడం ఇదే తొలిసారి అని వారు పేర్కొన్నారు. సిబ్బంది చూపిన గొప్ప సహకారం, అంకితభావం మరియు సమష్టి భాగస్వామ్యానికి అటవీ శాఖ అధికారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రాంతీయ మేనేజర్ శ్రీ కె. ఆంజనేయులు గారు మాట్లాడుతూ, "సమాజ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత వంటి అంశాల్లో కూడా బ్యాంకు తన సేవలను సామాజిక బాధ్యతగా సమర్థవంతంగా నిర్వహిస్తుందని " అని పేర్కొన్నారు.

ఏపీజీబీ సిబ్బంది సమష్టి భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. సామాజిక బాధ్యతను తనకార్యకలాపాల్లో అంతర్భాగంగా చేసుకుని, సమాజ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సంస్థగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తన నిబద్ధతను మరోసారి చాటిచెప్పింది.

# రాష్ట్రాన్ని నంబర్-1 స్థానంలో నిలపాలన్న లక్ష్యసాధన దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారు: ప్రత్తిపాటి.

**జగన్.. వైసీపీనేతల విషప్రచారం నమ్మితే .. కోరి కష్టాలు కొని తెచ్చుకున్నట్టే**

**సుస్థిర ప్రభుత్వం అధికారంలో ఉంటేనే ప్రజలు, రాష్ట్రం సురక్షితం.**

**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, అక్టోబర్ 01:**

దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను ముందస్తు స్థాయిలో నిలబెట్టడానికి శక్తి వంచన లేకుండా శ్రమిస్తున్నారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

గురువారం ఆయన నియోజకవర్గంలో పల్లెపండుగ 3.0 కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత చిలకలూరిపేట మండలం కోమటినేని వారి పాలెం, పల్లెపండుగ 3.0లో భాగంగా కోమటినేనివారిపాలెంలో రూ.2.05 కోట్లతో నిర్మించే సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదనంతరం కోమటినేనివారి పాలెం, గంగన్నపాలెం, నాదెండ్ల మండల కేంద్రాల్లోరూ.75 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లు, సామాజిక




భవనానికి భూమిపూజ చేశారు.

ప్రజలు మంచిని గుర్తించి.. విషప్రచారానికి దూరంగా ఉండాలి..కూటమిప్రభుత్వం తమకు చేస్తున్న మంచిని, రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని, జగన్..వైసీపీ నేతల విషప్రచారానికి దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు వయసును, ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా పడుతున్న కష్టం తమకోసమేననే సత్యాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల సుపరిపాలనకు ప్రధాని మోదీ తగిన సహాయ సహకారాలు అందిస్తున్నారని, ఈ కలయిక ఇలానే కొనసాగాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. సుస్థిర, సమర్థ ప్రభుత్వం సుదీర్ఘ కాలం అధికారంలో ఉంటేనే ప్రజలు, రాష్ట్రం సురక్షితంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జార్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, గట్టా హేమ, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, పిల్లి కోటేశ్వరరావు, మన్నం శివయ్య, అరిగెలా కోటి, ఉమామహేశ్వరరావు,కుమార్, పిచ్చయ్య, మామిల్లపల్లి చందు,నల్లమోతు హరిబాబు, పూర్ణయ్య, సూరి బాబు, వేములపల్లి బసవయ్య, వెంకటేశ్వర్లు, వేములపల్లి శరత్, అనిల్, వెంకయ్య, టీడీపీ నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుకు ఆహ్వానం

**నరసరావుపేట, పెన్ పవర్ అక్టోబర్ 01:**

నరసరావుపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబును నూతన కమిటీ సభ్యులు ఘనంగా ఆహ్వానించారు. ఈ నెల 4వ తేదీన నరసరావుపేట శ్రీ పట్టాభిరామ స్వామి దేవస్థానంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబును ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ నూతన కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, ప్రమాణ స్వీకార మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంఘం తరఫున ఏర్పాట్లు చేస్తున్నట్లు నూతన



కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ అధ్యక్షులు గౌరు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కొప్పురావూరి వెంకట మోహనరావు, కోశాధికారి గట్టా శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ-ఆటోల ద్వారానే 100% చెత్త సేకరణే లక్ష్యం.. కమిషనర్ మయూర్ అశోక్

**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 01,**

ఈ-ఆటోల సమర్థవంతమైన వినియోగం ద్వారా నూరు శాతం చెత్త సేకరణ పక్కాగా జరిగేలా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయాలయంలోని కమిషనర్ ఛాంబర్లో ఈ-ఆటోల సద్వినియోగం, నగరంలో నూరు శాతం చెత్త సేకరణ విధానాలపై ప్రజారోగ్య అధికారులు, ఈ-ఆటోల ఏజన్సీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని ప్రతి ఇల్లు, కమర్షియల్ సంస్థలు మరియు వ్యాపార సముదాయాల నుండి వ్యర్థాల సేకరణ నూరు శాతం జరగాల్సిందేనని స్పష్టం చేశారు. నగరంలో ఏ ఒక్కటి మినహాయింపు లేకుండా చెత్త సేకరణ ప్రక్రియ సాగాలని, అందుకు అనుగుణంగా ప్రతి ఆటోకు స్పష్టమైన రూట్ మ్యాప్‌లను తక్షణమే తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే నగరంలో నూతనంగా చేపడుతున్న గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ల నిర్మాణం త్వరలోనే పూర్తికానున్న నేపథ్యంలో, తాత్కాలికంగా ఈ-ఆటోలకు దూరం తగ్గించి, ఎక్కువ ట్రిప్ లు కలిసేలా సేకరించిన చెత్తను హెవీ లోడర్లకు షిఫ్ట్ చేయడానికి తగిన స్థలాలను పరిశీలించి నివేదిక అందించాలని సూచించారు. దీంతో పాటు, సేకరించిన చెత్త



బరువును ఖచ్చితంగా నమోదు చేసేందుకు గాను ఏటుకూరు గార్బేజ్ పాయింట్ వద్ద అదనంగా మరో వే-బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేయాలని డిఈఈని ఆదేశించారు. చెత్త సేకరణ విధానంలో ఎలాంటి లోపాలు లేకుండా, నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్ బాబు, డిఈఈ సతీష్ కుమార్, ఏఈ ప్రసాద్, ఎస్ఎస్ లు సోమ శేఖర్, ఐజాక్, సాంబయ్య, వెంకటప్పయ్య, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, ఇన్స్పెక్టర్ బుల్లయ్య పాల్గొన్నారు.

# అవ్వా తాతలకు భద్రతను గౌరవాన్ని కల్పిస్తున్న సామాజిక పింఛన్లు జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 01,**

పేదలు , వృద్దులు వితంతువులు , విభిన్న ప్రతిభావంతుల అనందమయ జీవనమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, 30వ వార్డు పరిధిలో గురువారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అయన పాల్గొని పేదలకు స్వయంగా పింఛన్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. అందులో భాగంగానే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సామాజిక పింఛన్లను రూ.4000/- కు పెంచి, ప్రతి నెల 1వ తేదీనే లబ్ధిదారుల చేతికి అందేలా చర్యలు తీసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో పింఛనుదారులు పడిన ఇబ్బందులను తొలగించి, పారదర్శకంగా, అవినీతి రహితంగా పంపిణీ జరిగేలా చూస్తున్నామని న్నారు. పింఛన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని , అది ప్రభుత్వం ఆపన్నుల పట్ల చూపుతున్న గౌరవానికి నిదర్శనమన్నారు. గుంటూరు పార్లమెంట్ సభ్యులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ సూచనలు, పశ్చిమ ఎమ్మెల్యే శ్రీమతి గల్లా మాధవి ఆదేశాల మేరకు... 30వ వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా కృషి చేస్తామని ఆళ్ళ హరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు మెహబుబ్ భాషా,చింతకాయల వెంకట సాయి బియ్యం శ్రీను, సుభాని , వడ్డె సుబ్బారావు , హాఫీజ్ , బద్రిశెట్టి రాంబాబు,స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం షెడ్యూల్‌లో మార్పు

**విజయవాడ: పెన్ పవర్,అక్టోబర్ 01,**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించి సవరించిన షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీశ తెలిపారు.ఎన్నికల సంఘం ఉత్తర్వుల ప్రకారం సవరించిన షెడ్యూల్‌లో భాగంగా క్లెయిమ్‌లు, అభ్యంతరాల నోటీసుల దశ, వాటి పరిష్కార ప్రక్రియ జూలై 31,2026 నుంచి అక్టోబర్ 10,2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 16, 2026న ప్రచురించబడుతుందని పేర్కొన్నారు. సవరించిన షెడ్యూల్‌కు సంబంధించి జిల్లా స్థాయిలో సంబంధిత అధికారులు, సిబ్బందికి సమాచారం అందించి, ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు కూడా సవరించిన షెడ్యూల్‌ను లిఖితపూర్వకంగాతెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల



జాబితాలో తమ పేరు, వివరాలను పరిశీలించుకోవాలని, ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు అవసరమైతే నిర్ణీత గడువులోగా సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఒ జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీశ ప్రజలకు సూచించారు.

# పేటకు జంట పురస్కారాలు: రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో 'స్వచ్ఛ' అవార్డుల పంట



**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 01:**

స్వచ్ఛత, పారిశుధ్య నిర్వహణలో చిలకలూరిపేట మున్సిపాలిటీ సత్తా చాటింది. ఒకేసారి రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో రెండు ప్రతిష్టాత్మక అవార్డులను కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది. 1.00 లక్ష నుంచి 3.00 లక్షల జనాభా విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకుగానూ చిలకలూరిపేటను రాష్ట్రస్థాయి 'స్వచ్ఛ మున్సిపాలిటీ' అవార్డు వరించింది. శుక్రవారం అక్టోబర్ 2, 2026న విజయవాడలో జరగనున్న గాంధీ జయంతి వేడుకల్లో గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకోనున్నారు.

మరోవైపు, పచ్చదనం పెంపులోనూ మున్సిపాలిటీ తనదైన ముద్ర వేసింది. ఆహ్లాదకరమైన వాతావరణం, ఉత్తమ పార్కుల నిర్వహణకు గానూ 'స్వచ్ఛ పార్కులు' విభాగంలో జిల్లా స్థాయి అవార్డును కూడా సొంతం చేసుకుంది. ఒకేసారి రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అవార్డులు దక్కడంతో చిలకలూరిపేట పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది కృషిపై పట్టణ ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సేవా సంకల్ప్ అభియాన్ లో పాల్గొన్న ప్రత్తిపాటి

## విదార్థులకు పెద బాలశిక్ష పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 01:**

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోన్న సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట పట్టణంలోని 7వ వార్డులో స్థానిక బీజేపీ నాయకులు అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులతో కలిసి ఆయన స్థానిక మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు పెదబాలశిక్ష మరియు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జార్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, గట్టా హేమ, టీడీపీ




నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాల సద్వినియోగంతోనే ఆర్థిక వృద్ధి : ప్రత్తిపాటి
## ఇంట్లో అందరూ కష్టపడితేనే ఆర్థిక పురోభివృద్ధి సాధ్యమవుతుంది.



ఎం.ఎస్.ఎం.ఈ, ఎన్.ఎస్.ఐ.సీ, లీడ్ బ్యాంక్ అవగాహనా సదస్సులో ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 01:**
ప్రభుత్వ పథకాలు, రాయితీలు, రుణాల్ని సక్రమంగా సద్వినియోగం చేసుకొని, ఆర్థిక క్రమశిక్షణతోకష్టపడి పనిచేస్తేనే ఏ వ్యాపారంలో అయినా రాణించగలమని, ఎం.ఎస్.ఎం.ఈ, ఎన్.ఎస్.ఐ.సీ కింద కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలుఅందిస్తున్నసహకారాన్నిప్రతిఒక్కరూ అందిపుచ్చుకోవాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.
గురువారం పట్టణంలోని శ్రీ రస్తు మినీ ఫంక్షన్ హాల్లో వివిధ కుల, చేతివృత్తులవారికి,చేనేత కార్మికులఆర్థికఅభ్యున్నతికోసంఎం.ఎస్.ఎం. ఈ, ఎన్.ఎస్.ఐ.సీ, లీడ్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించిన అవగాహనా సదస్సులో ప్రత్తిపాటి మాట్లాడారు.
చేనేత కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందిస్తానుఇంటికోపారిశ్రామికవేత్తనుతయారుచేస్తామన్నముఖ్యమంత్రి చంద్రబాబులక్ష్యానికిఅనుగుణంగా యువత, మహిళలు, చేతి..కుల వృత్తుల వారుబ్యాంకులరుణాలు,ప్రభుత్వపథకాల్నిసద్వినియోగంచేసుకోవాలనిప్ర త్తిపాటిసూచించారు.కేంద్రప్రభుత్వం నేతన్నలకు రూ.270 కోట్ల రాయితీలు ప్రకటించిందని, రాష్ట్ర ప్రభుత్వం నేతన్నసేవలో భాగంగా అర్హత కలిగిన ప్రతి నేత కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సాయం, ఉచిత విద్యుత్ అందిస్తోందన్నారు. చేనేత కుటుంబాలఆర్థికాభివృద్ధికిప్రభుత్వాలతో పాటు, వ్యక్తిగతంగా తగిన సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. సిబిల్ సరిగా ఉంటే, బ్యాంకులు పిలిచి మరీ రుణాలిస్తాయని, తీసుకున్న సొమ్మును తిరిగి సక్రమంగా చెల్లిస్తే, మళ్లీమళ్లీ ఇస్తారని ప్రత్తిపాటి చెప్పారు. ఎం.ఎస్.ఎం.ఈ లో నమోదైన వారికి ఎస్.ఎస్.ఐ.సీ తగిన అవకాశాలు అందిస్తుందన్నారు.

**మహిళల ఆర్థిక సాధికారతకు అధిక ప్రాధాన్యత.**
మహిళల స్వయం సమృద్ధి, ఆర్థిక సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని, వారు కష్టపడి పనిచేస్తారనే నమ్మకం ఉండబట్టే, వారిని ప్రోత్సహిస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు స్వయం పేరిట అంతర్జాతీయ బ్రాండింగ్ కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కుటుంబంలో అందరూ కష్టపడితేనే, ఆ ఇల్లు త్వరగా పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. మహిళల కష్టానికి, పురుషులు అన్నివేళలా అండగా నిలవాలని, అప్పుడే ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అవుతుందని ప్రత్తిపాటి తెలిపారు.
కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జార్వర్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, గంజి శ్రీనివాసరావు, జి.యం. సురేష్, ఎల్.డి.యం. రామ్ ప్రసాద్, ప్రాజెక్ట్ హెడ్ ప్రభు, రామారావు, ఏపీ సి.ఓ.డబ్లూ ప్రెసిడెంట్ రాధిక, సెక్రటరీ అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పేట అర్బన్ పోలీస్ స్టేషన్లో నరసరావుపేట డీఎస్పీ వార్షిక తనిఖీలు
## రికార్డుల నిర్వహణ, స్టేషన్ పర్యవేక్షణ సిఐ పి రమేష్ భేష్



**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 01:**
చిలకలూరిపేటఅర్బన్పోలీస్స్టేషన్లో నరసరావు పేట డీఎస్పీ ఎం. హనుమంతరావు వార్షిక తనిఖీలుయాన్యువల్ఇన్స్పెక్షన్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్లలోని రికార్డులన్నీ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ చాలా చక్కగా నిర్వహించారని ఆయన కితాబిచ్చారు. ఈ అద్భుతమైన పనితీరు కనబరిచిన సీఐ రమేష్, ఆయన బృందాన్ని అభినందిస్తూ, వారికి తగిన రివార్డు కోసం ఎస్పీకి సిఫార్సు చేస్తానని ఆయన తెలిపారు. స్టేషన్ ఆవరణతో పాటు సీజ్ చేసిన వాహనాలనుకూడాక్రమపద్ధతిలో భద్రపరచడం పట్ల డీఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు.

**వార్డుకు ఒక కానిస్టేబుల్.. మహిళా పోలీసుల చురుకుదనం**
ప్రతి వార్డుకు ఒక కానిస్టేబుల్ను అడాప్టెడ్ దత్తత కానిస్టేబుల్గా నియమించినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా 25 మంది మహిళా పోలీసులతో ఆయన సమావేశమై వారి పనితీరును పరిశీలించారు. మహిళా పోలీసులు తమ వార్డులకు సంబంధించిన రౌడీషీటర్లు, సస్పెక్ట్స్, ఓటర్ల సంఖ్య, ఎంఆర్ఓ, వీఆర్ఓ వివరాలతో పాటు స్కూల్స్ సమాచారాన్ని పక్కాగా రికార్డుల్లో నిర్వహిస్తున్నారని ఆయన ప్రశంసించారు.

**సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ**
పట్టణంలో నేరాల నియంత్రణకు ప్రజలు తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అందులో కనీసం రెండు కెమెరాలను రోడ్డు వైపు చూసేలా అమర్చాలని సూచించారు. ఇప్పటికే పట్టణంలోని బజార్లను కవర్ చేస్తూ సుమారు 460 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, వీటి ఆధారంగా ఇటీవలే జరిగిన 4-5 కేసులను వెంటనే ఛేదించి రికవరీ కూడా చేశామని వెల్లడించారు.

**ట్రాఫిక్ నిబంధనల అమలు, బహిరంగ మద్యపానంపై ఉక్కుపాదం**
నూతన ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్పై ప్రత్యేక దృష్టి సారించినట్లు డీఎస్పీ వివరించారు. సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు ఎస్సైలు, సీఐలు రోడ్లపై ఉండి ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు, ఆటోలు, స్కూల్ బస్సు డ్రైవర్లకు సూచనలు,హెల్మెట్డ్రైవ్లునిర్వహిస్తున్నామన్నారు. రాత్రి 10 గంటలకు వైన్ షాపులు, 12 గంటలకు బార్లు మూసివేసేలా కఠిన చర్యలు తీసుకుంటున్నామని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై, డ్రంక్ అండ్ డ్రైవ్, న్యూసెన్స్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు.

**గంజాయిపై కఠిన చర్యలు.. ఎన్నికల నేపథ్యంలో నిర్బంధ తనిఖీలు**
గంజాయి వాడకం, విక్రయాలపై పోలీస్ శాఖ కఠినంగావ్యవహరిస్తోందని,ఎక్కడైనా గంజాయి వాసన వచ్చినా సరే వెంటనే దాడులు చేసి నిందితులను జైలుకు పంపుతామని హెచ్చరించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఇప్పటికే 60 సమస్యాత్మక గ్రామాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు.

# వేటపాలెం ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ సహాయకుల ప్రాజెక్టు సమావేశం
## అంగన్వాడీ సహాయకులకు ఇండక్షన్ స్టవ్ వినియోగంపై అవగాహన



బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ.. సహాయకులకు సన్మానం




**వేటపాలెం, అక్టోబర్ 1, (పెన్ పవర్ ) :**
వేటపాలెంఐసీడీఎస్ప్రాజెక్టుపరిధిలోనిఅంగన్వాడీ సహాయకులందరికీ గురువారం ప్రాజెక్టు సమావేశంనిర్వహించారు.సమావేశంలో అంగన్వాడీ కేంద్రాల్లో వినియోగిస్తున్న ఇండక్షన్ స్టవ్వాడుకవిధానం,జాగ్రత్తలపై సహాయకులకు అవగాహన కల్పించారు. అనంతరం ఇండక్షన్ స్టవ్ వినియోగించే విధానాన్ని ప్రాక్టికల్గా డెమోన్స్ట్రేషన్ ద్వారా వివరించారు.
ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా సేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సహాయకులు, ఆశా కార్యకర్త శ్రీదేవిని సన్మానించారు.కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు కోమలి, జనరల్ సెక్రటరీ లావణ్య పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు.
అనంతరం'బాల్యవివాహాల రహిత ఆంధ్రప్రదేశ్' కోసం అంగన్వాడీ సహాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ టి. ఝాన్సీ, అంగన్వాడీ సూపర్వైజర్లు, బీపీసీ, ఐటీసీ ఫినిష్ సొసైటీ ప్రతినిధి మంజూష, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు కోమలి, జనరల్ సెక్రటరీ లావణ్య, అంగన్వాడీ సహాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేటపాలెం జడ్పీ హైస్కూల్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





**వేటపాలెం, అక్టోబర్ 1, (పెన్ పవర్) :**
మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వేటపాలెం జడ్పీ హైస్కూల్లో గురువారం బాపూజీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ సరోజిని కార్యక్రమ వివరాలను వెల్లడించారు. 'క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ క్లబ్' అధ్యక్షుడు ఉమ్మిటి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు మహాత్మా గాంధీ జీవిత చరిత్రపై వ్యాసరచన,వక్తృత్వం,క్విజ్ పోటీలు నిర్వహించారు.అనంతరంవిద్యార్థులు,ఉపాధ్యాయుల ం కలిసి 1929 ఏప్రిల్ 18న పూజ్య బాపూజీ చేతుల మీదుగా పునాది వేయబడిన స్థానిక సారస్వత నికేతనాన్ని సందర్శించారు. అక్కడ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నం క్యాంపస్లో గ్రంథాలయ శాస్త్రంలో మాస్టర్ డిగ్రీ చేసిన వేణుగోపాలరావు మాట్లాడుతూ, భారతదేశంలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్.ఆర్. రంగనాథన్ ప్రతిపాదించిన పంచ సూత్రాలను అనుసరిస్తూ సారస్వత నికేతనం చదువరులు, పరిశోధకుల అవసరాలను తీరుస్తూ విజ్ఞాన మహావృక్షంగావిస్తరిస్తోందన్నారు.గ్రంథాలయంలోని పుస్తకాలు అరువిచ్చే విభాగం, పిల్లల విభాగం, వార్తాపత్రికల పఠనా విభాగం, పరిశోధన, రెఫరెన్స్ విభాగాలను విద్యార్థులకు పరిచయం చేశారు.
విద్యార్థులు గాంధీజీ చేతి కర్రను స్పృశించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రంథ పాలకురాలు శ్రీవల్లి మాట్లాడుతూ కేవలం 100 పుస్తకాలతో ప్రారంభమైన సారస్వత నికేతనం నేడు లక్షకు పైగా పుస్తకాలను కలిగి ఉందన్నారు. ప్రపంచ నలుమూలల ఉన్న చదువరులు, పరిశోధకులకు అవసరమైన గ్రంథాలు సకాలంలో అందుబాటులో ఉండేలా ఆన్లైన్ క్యాటలాగ్ తయారీతో పాటు అరుదైన తాళపత్ర గ్రంథాలు, పాత పత్రికలను డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ వైపు గ్రంథాలయం పురోగమిస్తోందని తెలిపారు. విద్యార్థులు సెలవు దినాల్లో గ్రంథాలయాన్ని సందర్శించి పఠనాసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు.
సారస్వత నికేతనం సందర్శనలో తాము చూసిన, విన్న విషయాలను విద్యార్థులు తమ రాత పుస్తకాల్లో నమోదు చేసుకున్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు 'క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ క్లబ్' తరఫున బహుమతులు అందజేశారు. గ్రంథాలయ సందర్శన తమకు విజ్ఞానంతో పాటు మంచి అనుభూతిని కలిగించిందని విద్యార్థులు పేర్కొంటూ, కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులు పి.పోతురాజు, పి.సునీత, గ్రంథాలయ అధికారి శ్రీవల్లికి కృతజ్ఞతలు తెలిపారు.

# వర్చువల్ లైకులు కాదు.. నిజ జీవితంలో సాధించే విజయమే ముఖ్యం
## విద్యార్థులతో ముఖాముఖిలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

ఎం ఏ ఎం కాలేజీలో ఉత్సాహంగా సాగిన 'యువత భవితకు భరోసా' కార్యక్రమం





**నరసరావుపేట, పెన్ పవర్ అక్టోబర్ 01:**
కేశానుపల్లి గ్రామంలోని ఎం ఏ ఎం కళాశాలలో యువతభవితకుభరోసా కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చి, వారి భవిష్యత్తుపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి యువత భవిష్యత్తు కోసం ఎదురు చూసే తరం కాదని, తమ ప్రతిభ, నైపుణ్యాలతో సరికొత్త భవిష్యత్తును నిర్మించే శక్తి ఉన్న తరమని అన్నారు. చదువు, నైపుణ్యం, క్రమశిక్షణ, ఆరోగ్యం, సాంకేతిక పరిజ్ఞానం అనే పంచసూత్రాలను విద్యార్థులు జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.కేవలంవిద్యార్హతలతోనేసరిపెట్టుకోకుండా కంప్యూటర్ పరిజ్ఞానం, కృత్రిమ మేధ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆంగ్ల భాష, డిజిటల్ నైపుణ్యాలనుపెంపొందించుకోవాలనిపిలుపునిచ్చారు. కృత్రిమ మేధ వల్ల ఉద్యోగాలు కోల్పోతామనే భయానికి లోనుకాకుండా, దానిని తమ నైపుణ్యాలనుపెంచుకునేందుకుఉపయోగించుకోవడం నేర్చుకోవాలన్నారు. కేవలం ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి, నూతన వ్యాపార ఆలోచనల వైపు కూడా యువత దృష్టి సారించాలని, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వర్చువల్ లైకులు కాదు.. నిజ జీవితంలో సాధించే విజయమే ముఖ్యం అని పేర్కొంటూ, సామాజిక మాధ్యమాల్లో కనిపించే తాత్కాలిక విజయాలకు కాకుండా జీవితంలో శాశ్వతమైన విజయాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.
సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యే ప్రతి సమాచారాన్నివెంటనేనమ్మకుండా,దానివాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని అన్నారు. సమయం ఎంతో విలువైనదని, ప్రతిరోజూ చదువు, నైపుణ్య సాధన, వ్యాయామం, కుటుంబం కోసం కొంత సమయాన్ని కేటాయించుకోవాలని సూచించారు.మంచి పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు నిత్య వ్యాయామం, తగినంత నిద్ర ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మత్తు పదార్థాలకు యువత పూర్తిగా దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. సంపాదన, పొదుపు, పెట్టుబడులపై అవగాహన పెంచుకుని ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, అనవసరమైన అప్పుల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకుని ప్రజాస్వామ్య నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పరీక్షలు, ఉద్యోగం, వ్యాపారం వంటి రంగాల్లో ఎదురయ్యే వైఫల్యాలకు కుంగిపోకుండా వాటినే విజయానికి పునాదులుగా మలుచుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు సాధించే ఉన్నతి వారి కుటుంబానికే కాకుండా గ్రామం, నియోజకవర్గం, రాష్ట్రం, దేశానికి ఉపయోగపడేలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ పక్రుద్దీన్, మాజీ మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) పాల్గొని విద్యార్థులతోముఖాముఖిలో భాగస్వాములయ్యారు. ఎం ఏ ఎం విద్యాసంస్థల చైర్మన్ ఎం.ఆర్. శేషగిరిరావు విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రసాదరావు యువత ప్రతి రంగంలోనూ ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవితేజతో పాటు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ
## లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





**నరసరావుపేట, పెన్ పవర్ అక్టోబర్ 01:**
పేదల ముఖాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరుగుతోందని తెలిపారు.
గురువారం నరసరావుపేట పట్టణంలోని 11వ, 13వ మరియు 3వ వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటించి, లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సమష్టి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ బాధ్యతాయుతమైన పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. దివ్యాంగులకు పెంచిన పింఛన్లతో పాటు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి నెలకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఆరోగ్య పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి, వైద్య ఖర్చుల కోసం అనుమతి పత్రాల ద్వారా అవసరమైన వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.
ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయం నుంచే సచివాలయ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. పింఛన్ అందుకున్న వృద్ధులు, దివ్యాంగుల ముఖాల్లో కనిపించే ఆనందమే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు నిజమైన సంతృప్తి అని అన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికి హామీ**
అనంతరం 13వ వార్డులో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 11, 12, 13వ వార్డులకు చెందిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ, రహదారులు తదితర సమస్యలను స్థానికులు వివరించారు.
ప్రజలు తెలిపిన సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల వద్దకే పాలనను తీసుకువెళ్లి, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు గ్రామసభలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో వార్డు కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్వాక్రా రుణంతో వ్యాపారం... వాట్సాప్తో విస్తరణ ముఖ్యమంత్రి చంద్రబాబు





**గుంటూరు , పెన్ పవర్,అక్టోబర్ 1,**
స్వయం సహాయక సంఘాల ద్వారా అందుతోన్న రుణాలనుసద్వినియోగంచేసుకునిమహిళలుఆర్థికంగా ఎదగాలనిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు.
డ్వాక్రారుణాలు,ప్రభుత్వ ప్రోత్సాహంతో చిన్న వ్యాపారాలను ప్రారంభించి వాటిని క్రమంగా విస్తరించుకోవచ్చని సూచించారు. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసాపెన్షన్లకార్యక్రమంలోముఖ్యమంత్రిచంద్రబాబు పాల్గొన్నారు. రేపల్లెలోని 4వ వార్డులో శ్రీలక్ష్మి కిరాణా జనరల్ స్టోర్ను సందర్శించి దుకాణా యజమాని జి.జేజమ్మతో పాటు స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం ముఖాముఖి మాట్లాడారు.రూ.2 లక్షల రుణంతో విస్తరించిన వ్యాపారం డ్వాక్రా రుణంతో కిరాణా దుకాణాన్ని ఏర్పాటు చేసుకుని నిర్వహిస్తున్నామని జి.శ్రీనివాసరావు, జి.జేజమ్మ దంపతులుముఖ్యమంత్రికి వివరించారు. 2003 నుంచి పెయింటర్గా పనిచేస్తున్నారని శ్రీనివాసరావు వివరించారు. 2025 ఫిబ్రవరిలో రూ.1 లక్ష పెట్టుబడితోచిన్నదుకాణాన్నిఏర్పాటు చేసుకున్నామని, అదే ఏడాది జూన్లో రూ.2 లక్షల గ్రూప్ లింకేజీ రుణంలభించడంతోవ్యాపారాన్నికొంత విస్తరించినట్లు వారుతెలిపారు.సాంకేతికతనుసైతంవినియోగించుకుంటూ తమ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లు జేజమ్మ, శ్రీనివాసరావు తెలిపారు. స్మార్ట్ఫోన్లు, వాట్సాప్ ద్వారా వినియోగదారుల నుంచి ఆర్డర్లు తీసుకుంటూ నెలవారీకిరాణాసరుకులఅవసరాలనువినియోగదారులు వాట్సాప్లో పంపుతుండగా, ఆర్డర్ చేసిన సరుకులను తన భర్త వారి ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నట్లు జేజమ్మ తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన వన్ ఫ్యామిలీ--వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం తనకు ఎలా స్ఫూర్తిని ఇచ్చిందో జేజమ్మ సీఎంతో పంచుకున్నారు. వ్యాపార నిర్వహణపై మహిళలకు సీఎం దిశానిర్దేశం తమ వ్యాపార ఆలోచనలు, అనుభవాలు, భవిష్యత్ ప్రణాళికలను డ్వాక్రా మహిళలు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో ఉన్న వ్యాపార అవకాశాలను మహిళలు అన్వేషించి స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సీఎం చంద్రబాబు వారికి సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వాట్సాప్ బిజినెస్పై ఉన్న అవగాహనను ముఖ్యమంత్రి అడిగితెలుసుకున్నారు. అనంతరం శ్రీనివాసరావు తండ్రి వెంకటరావుకు సీఎం చంద్రబాబు వృద్ధాప్య పింఛన్ను అందజేశారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి సీఎం ఫొటో దిగారు.

# అలిపిరిబిపేలుడుకిబి23బిసంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య



**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 01,**

నాడు అలిపిరిలో చంద్రబాబు గారే టార్గెట్ గా మావోయిస్టులు అత్యంత శక్తివంతమైన 17 క్లైమోర్ మైన్ బాంబులు అమర్చారు. ఒక్కో బాంబులో 30 కేజీల పేలుడు పధార్థాలు.కానీ 17 బాంబులలో పేలింది 9 మాత్రమే..మిగతా 8 కూడా పేలి ఆ మహానుభావుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు కి జరగరానిది ఏమైనా జరిగి ఉంటే ఈనాడు మన ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఏమై ఉండేదో అని మనం ప్రశ్నించుకుంటే .? ఆ ప్రశ్న కి సమాధానం దొరకదు అనేది ??% వాస్తవం.క్లైమోర్ మైన్ టార్గెట్ దాటికి భయటపడిన వ్యక్తులలో చంద్రబాబు గారు ప్రధముడు.అంత పేలుడు శబ్దానికి కనీసం వినికిడి సమస్య కూడా రాలేదు ఈ ఉక్కు మనిషికి మన ముఖ్యమంత్రి చంద్రబాబు కి.

మరి ఆనాడు ఇటువంటి పరిపాలన దక్షత కలిగిన కార్యదీక్షుడైనటువంటి నారా చంద్రబాబు గారిని.అయన అరచేయి అడ్డుపెట్టి కాపాడుకున్న దేవదేవుడైనటువంటి ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదాలకు నా నమస్సుమాంజలి కాలం కొన్ని రోజుల్ని మురిపెంగా దాచుకుంటుంది కొన్ని రోజుల్ని గాయంగా మిగుల్చుకుంటుంది. కానీ 2003 అక్టోబర్ 1వ తేదీ మాత్రం తెలుగు నేల చరిత్రలో ఆరని మచ్చలా మిగిలిపోయింది.

అదీ.వెంకన్న పాదాల చెంత అలిపిరి దారి.భక్తితో గోవిందా అని శరణుగోష వినిపించాల్సిన చోట,
కొంతమంది కులగజ్జి గాళ్ళు నక్సలైట్లతో కలిసి చేసిన దుశ్చర్య వల్ల అక్కడ ఒక్కసారిగా మృత్యువు అడుగులేసింది. 17 క్లేమోర్ మైన్లు దారి కాచి కూర్చుంటే అందులో 9 దారుణమైన పేలుళ్లు ఒకేసారి ఆకాశాన్ని తాకాయి. అంబాసిడర్ కారు గాల్లోకి లేచింది, దాంతో పాటు కోట్ల మంది తెలుగువారి గుండెలు ఒక్కసారిగా ఆగిపోయాయి.

ఆ రోజు వార్త తెలిసిన క్షణం ఏ ఇంట చూసినా నిశ్శబ్దం. ఏ కంట చూసినా భయం. ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే టీవీల ముందు నిలబడిపోయారు.

నాయు"కు"డు ఏదో రాజకీయం చేసే మనిషి కాదు,మన ఇంటి పెద్ద, మన కష్టాల్లో తోడుండే మనిషి. అలాంటి మనిషికి ఏమవుతుందోనన్న భయం ప్రతీ ఇంట్లో ఒక కన్నబిడ్డ కోసం పడే తపనలా మారిపోయింది.

వెంకన్నా... మా (నీ) చంద్రబాబు నాయుడు ను మాకు దక్కించు (కో) స్వామీ" అని మొక్కుకోని మనిషి లేడు, వేడుకోని దేవుడు లేడు.

నాయకుడి కోసం ఒక జాతి మొత్తం కన్నీళ్లతో ప్రార్థించడం బహుశా ఈ చరిత్రలో అదే మొదటిసారేమో

ఆ తర్వాత ఆయన ప్రాణాలతో బయటపడ్డారని తెలిసిన క్షణం. అప్పటిదాకా ఆగిపోయిన ఊపిరి మళ్లీ పీల్చుకున్నట్టు అనిపించింది. ఒళ్లంతా గాయాలు, రక్తం చారలు అయినా సరే, వెన్నుచూపక మళ్లీ ప్రజల ముందు నిలబడ్డారు. గాయం శరీరానికే కానీ, నా సంకల్పానికి కాదని ఆయన చూపించిన ఆ ధైర్యం చూసి... ప్రతీ అభిమానికి స్ఫూర్తిగా నిలిచింది. 23 ఏళ్లు గడిచిపోతున్నాయి... కాలం త్వరగానే పరుగెడుతోంది. కానీ అలిపిరి పేరు వింటే ఇప్పటికీ గుండె లోతుల్లో ఏదో సన్నటి వణుకు. ఆ రోజు కనుక ఏమైనా జరిగి ఉంటే ఆ ఊహే ఎంత దారుణంగా ఉందో

అందుకే, ఆ రోజు ఆయనను కాపాడింది ఆ ఏడుకొండల వాడే కాదు కోట్ల మంది కన్నీటి ప్రార్థనల బలం. గాయాలు ఆయన శరీరానికి అయ్యాయేమో...ఆయన సంకల్పానికి కాదు..చంద్రబాబు నాయుడు గారూ... మీరు ఒక నాయకుడు మాత్రమే కాదు, మా ఈ నేల నమ్మకం. మిమ్మల్ని కాపాడిన ఆ తిరుమల వెంకటేశ్వరుడికి శతకోటి దండాలు.మీ వెంట మేమున్నాం... మీ అడుగులో మా అడుగు ఉందని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు

# లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాలకొండయ్య ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**చీరాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**



**చీరాల, అక్టోబర్ 1, (పెన్ పవర్) :**

చీరాల నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం గురువారం తెల్లవారుజామునే ప్రారంభమైంది. చీరాల మండలం తోటవారిపాలెం గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పింఛన్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందిస్తున్నట్లు తెలిపారు. "చంద్రన్న మీ ఇంటికి నన్ను పంపారు. ప్రతి ఇంట్లో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని లబ్ధిదారులతో అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు.

చీరాల నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేసి తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, సజ్జ హేమలత, చీరాల మండల అధ్యక్షుడు గంజి పురుషోత్తం, గ్రామ అధ్యక్షుడు నాగరాజు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: విక్కుర్తి



**చల్లపల్లి పెన్ పవర్ అక్టోబర్ 1**

చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని చింతలమడ గ్రామానికి చెందిన రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గురువారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. యార్లగడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రైతులు అవనిగడ్డలోని విక్కుర్తి కార్యాలయంలో ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు.రైతులు తెలిపిన సమస్యలను విక్కుర్తి శ్రీనివాసరావు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు సుధాని లక్ష్మీనారాయణ, మద్దాల సోమేశ్వరరావు, గుమ్మడి జాన్, సుధాని ప్రసాద్, నూకల గౌరీశంకర్, మునిశెట్టి కోటేశ్వరరావు, కాకి వేణు, మద్దాల ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని జయించేందుకు.. అవగాహన, ఆచరణ అవసరం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






**విజయవాడ, పెన్ పవర్, అక్టోబర్, 01,**

ఉద్యోగవిధులు,కుటుంబబాధ్యతలు తదితర కారణాలతో ఏర్పడేఒత్తిడినిగుర్తించి,సమర్థవంతంగానియంత్రించుకునే నైపుణ్యాలను ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మానసిక దృఢత్వంతో ఒత్తిడికి చెక్ పెట్టొచ్చని పేర్కొన్నారు.గురువారం ఆకర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగులకు జరిగిన 18వ స్ట్రెస్ మేనేజ్‌మెంట్ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. విమల ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ జీవితంలో ఒత్తిడి సహజమేనని.. ఉద్యోగం, కుటుంబం, పిల్లలు, భార్యాభర్తల సంబంధాలు వంటి వివిధ సందర్భాల్లో ఒత్తిడి ఏర్పడవచ్చని తెలిపారు. ముందుగా ఒత్తిడి అంటే ఏమిటి, అది మనపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయాన్ని ప్రతిఒక్కరూ అర్థం చేసుకోవాలని సూచించారు. సమయ పాలన, ప్రవర్తనలో మార్పు, సంబంధాల నిర్వహణ వంటి అంశాలపై దృష్టిసారించడం ద్వారా ఒత్తిడిని సమర్థవంతంగా నియంత్రించుకోవచ్చని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆకర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్ట్రెస్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది ఉద్యోగులు ప్రయోజనం పొందుతున్నారని, సిబ్బంది నుంచి మంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. ఉద్యోగుల మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నియంత్రణకు ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉంటాయని, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.సైకాలజిస్ట్ డా. టి.ఎస్.రావు, ఆకర్ష ఫౌండేషన్ చైర్మన్ డా. గర్రె శంకరరావు మాట్లాడుతూ ఒత్తిడి నిర్వహణతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలన, వాటి వినియోగం నివారణపైనా ప్రభుత్వ శాఖలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సైకాలజిస్టులు జగదీష్, శామ్యూల్, డా. కృష్ణకుమారి, వేణుగోపాల్, ట్రైనీ సైకాలజిస్ట్ ఇందుమతి, కలెక్టరేట్ నోడల్ అధికారిణి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి వారణాసి సేవా సంకల్ప యాత్రకు స్వాగతం పలికిన ప్రత్తిపాటి యాత్రలో పాల్గొన్న వారిని అభినంధించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 01:**

ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల రాజకీయ జీవితం, ఆయన నాయకత్వంలో గుజరాత్ రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందిన తీరును భావి తరాలకు తెలియచేస్తూ సేవా సంకల్ప యాత్ర ముందుకు సాగుతోందని, పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా యాత్రలో శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు మరియు వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ యం.వి ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన కావలి నుంచి చిలకలూరిపేటలోకి ప్రవేశించిన యాత్రకు జెండా ఊపి స్వాగతం పలికారు. అనంతరం యాత్రను ఉద్దేశించి ప్రసంగించారు.తొలిరోజు పవిత్ర ప్రదేశం తిరుపతిలో ప్రారంభమైన సేవా సంకల్ప యాత్ర... కావలి వరకు సాగిందని, నేడు అక్కడ నుంచి మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం వరకు సాగుతుందని ప్రత్తిపాటి తెలిపారు. రెండోరోజు యాత్ర నియోజకవర్గంలోకి ప్రవేశించాక యాత్రికులకు ఘన స్వాగతం పలికామని చెప్పారు.

**మోదీ నాయకత్వం ప్రపంచానికే మార్గదర్శనం**

మోదీ నాయకత్వంలో దేశ కీర్తి ప్రతిష్టలు విశ్వ వ్యాప్తం అయ్యాయని, ఇది ప్రతి భారతీయుడికి గర్వకారణం అని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో మోదీ ఎంతో పరిణితి చెందారని, ప్రపంచానికే మార్గదర్శిగా నిలుస్తున్నారన్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల స్నేహ సంబంధాలు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో అగ్ర స్థానాన నిలిపాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు.యనను కలిసి తమ సమస్యలను వివరించారు.

రైతులు తెలిపిన సమస్యలను విక్కుర్తి శ్రీనివాసరావు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రైతులు సుధాని లక్ష్మీనారాయణ, మద్దాల సోమేశ్వరరావు, గుమ్మడి జాన్, సుధాని ప్రసాద్, నూకల గౌరీశంకర్, మునిశెట్టి కోటేశ్వరరావు, కాకి వేణు, మద్దాల ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

# విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటి ఉంటే చాలా వరకూ పిల్లల పై జరిగే నేరాలు అరికట్టవచ్చు అత్తోట పోతురాజు




**విజయవాడ, పెన్ పవర్, అక్టోబర్, 01,**

తాడేపల్లి మండలం కొలనుకొండ గ్రామంలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటి ఏర్పాటు చేయటం జరిగింది.గ్రామంలో ఉన్న ఎ.పి.జె.అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ వారికి అండగా 1--10--2026 శుక్రవారం ఈకమిటీ ఏర్పాటు చేయటం జరిగినది.గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీ నుద్దేశించి అత్తోట పోతురాజు మాట్లాడుతూ గ్రామాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసే ఈ విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటి ప్రధానంగా పిల్లల రక్షణ,భద్రత మరియు సంక్షేమం కోసం పనిచేస్తుందని గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ముక్యంగా గ్రామంలో బాలకార్మికులు లేకుండా చూడటం,అలాగే బాల్య వివాహాలు జరగకుండాఅడ్డుకోవడం,తల్లిదండ్రులకు, గ్రామస్థులకు పిల్లల హక్కులు, చదువు ప్రాముఖ్యత మరియు హింస వ్యతిరేక చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం,బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి బడిలో చేర్పించడం,లైంగిక వేధింపులు లేదా హింసకు గురవుతున్న పిల్లలను గుర్తించి రక్షించడం, గ్రామంలో ఏవైనా బాలల హక్కుల ఉల్లంఘనలు జరిగితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గాని,స్థానిక పోలీసులకు లేదా జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ కు సమాచారం ఇవ్వడం,గ్రామంలో ఆపదలో ఉన్న,అనాథ లేదా నిరుపేద పిల్లలను గుర్తించి,ప్రభుత్వ పథకాలు వారికి అందేలా సమన్వయం చేయడం,గ్రామ స్థాయిలో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి,పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు వెతకడం పిల్లలు గుర్తించిన సమస్యలు గురించి అధికారులకు వినతిపత్రం అందించటం లాంటివి చేయాలని తెలిపారు.

ఈకార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది అత్తోట పోతురాజు ఎ.పి.జె.అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ సభ్యులు విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పెమ్మసాని చొరవతో జిల్లాకు జాతీయ స్థాయి పైలట్ ప్రాజెక్ట్





**గుంటూరు, పెన్ పవర్,అక్టోబర్ 1,**

గ్రామీణ పేదల సొంతింటి కలను ఆధునిక సాంకేతికతతో సాకారం చేసే దిశగా కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో గుంటూరు జిల్లాకు జాతీయ స్థాయి 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ పైలట్ ప్రాజెక్ట్ వచ్చింది. ఈ నెల 4న బుర్రిపాలెంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, రూర్కీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరగనుంది.ఈ ప్రాజెక్టులో భాగంగా బుర్రిపాలెం, ఓబులనాయుడుపాలెం గ్రామాల్లో మొత్తం 177 ఇళ్లను 3డీ సాంకేతికతతో నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.13.93 కోట్లను ఖర్చు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.9.44 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.4.49 కోట్లు సమకూర్చనున్నాయి. 18 నెలల్లో నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

అభివృద్ధి చేసిన స్వదేశీ 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ సాంకేతికతను గ్రామీణ గృహ నిర్మాణంలో ప్రయోగాత్మకంగా వినియోగించి, దాని ఫలితాలను దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడనుంది. మరోవైపు కింద ఆంధ్రప్రదేశ్‌కు మూడు లక్షల ఇళ్ల కేటాయింపు జరగడం విశేషం. ఆధునిక సాంకేతికతతో గ్రామీణ గృహ నిర్మాణ రంగంలో గుంటూరు జిల్లా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందనుంది.

# 'రాజమండ్రి సిటీ' రాజకీయం మంచి హాటే... !



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజమండ్రి సిటీ (రాజమహేంద్రవరం అర్బన్) నియోజకవర్గ రాజకీయం ప్రస్తుతం అధికార కూటమి ఆధిపత్యంతో స్థిరంగా సాగుతున్నా.. వైసీపీ నేత, మాజీ ఎంపీ భరత్ కూడా అదే రేంజ్‌లో పాలిటిక్స్ చేస్తున్నారు. ఈ నియోజకవర్గం.. టీడీపీకి బలమైన కంచుకోట. కూటమి బలం విషయానికి వస్తే.. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు): 2024 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం దక్కించుకున్నారు. అదే ఎన్నికల్లో ఎంపీ నుంచి ఎమ్మెల్యే స్థాయికి దిగి పోటీ చేసిన మార్గాని భరత్ రామ్ 71,404 ఓట్ల భారీ తేడాతో ఓడిపోయారు.

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రస్తుతం నియోజకవర్గంలో 'మన వార్డులో -- మన ఆదిరెడ్డి' అనే వినూత్న కార్యక్రమంతో నిరంతరం ప్రజల్లో ఉంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. నాయకులను కలుసుకుంటు న్నారు. కూటమిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇక, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి ప్రభావం కూడా నియోజకవర్గంపై బాగానే ఉందని అంటున్నారు. రాజమండ్రి లోక్‌సభ స్థానం నుండి బీజేపీ తరపున గెలిచిన దగ్గుబాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అభివృద్ధి పనుల విషయానికి వస్తే.. 2027లో రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గం లో ఘాట్ల ఆధునీకరణ, ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. నిధుల కేటాయింపు కూడా ముమ్మరంగానే సాగుతోంది. నగరంలో దాదాపు రూ. 350 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు, ఇటీవల ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ అదనపు భవనాలకు నిధులు కేటాయించారు. ఇవన్నీ.. ఎమ్మెల్యే వాసు నేతృత్వంలోనే జరుగుతున్నాయని పార్టీ నాయకులు చెబుతున్నారు. మరోవైపు త్వరలోనే జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల వ్యవహారం కూడా కీలకంగా మారింది. రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల చుట్టూ టీడీపీ వర్సెస్ వైసీపీ రాజకీయాలు కొనసాగుతున్నాయి. చుట్టుపక్కల గ్రామాలను విలీనం చేసి "గ్రేటర్ రాజమండ్రి" ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై హైకోర్టులో ఉన్న వివాదాల కారణంగా గత కొంతకాలంగా ఈ స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి. దీనిపై తుది తీర్పు కోసం రాజకీయ పార్టీలు ఎదురుచూస్తున్నాయి. అంతర్గత రాజకీయ సమీకరణాల విషయానికి వస్తే.. మేయర్ సీటు కోసం పోటీ నెలకొంది. ఈ సీటును దక్కించుకు నేందుకు కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, బీజేపీల మధ్య అంతర్గత చర్చలు కొనసాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే.. పోటీ గట్టిగా నడుస్తున్నాయి. మరోవైపు జనసేన స్థానిక శ్రేణుల్లో కొంత సమన్వయ లోపం చర్చనీ యాంశంగా మారింది. ఇక, వైసీపీ విషయానికి వస్తే.. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ఎంపీ/ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మళ్లీ పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. కానీ, కూటమి వేవ్‌తో పాటు ఆదిరెడ్డి కుటుంబానికి ఉన్న స్థానిక పట్టు ముందు ప్రస్తుతం ప్రతిపక్షం డిఫెన్స్‌లో పడిందని విశ్లేషకులు చెబుతున్నారు.

# జగన్ పులివెందులకు బాబు పవన్...అందుకేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ సొంత ఇలాకా పులివెందుల అన్నది తెలిసిందే. ఆయన తండ్రి కాలం నుంచి అక్కడ రాజకీయ కోటను నిర్మించుకుని వరసబెట్టి ప్రతీ ఎన్నికల్లోనూ గెలుస్తూ వస్తున్నారు. అలాంటి పులివెందులకు ఇపుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలసికట్టుగా వస్తున్నారు. ఈ నెల 5న పులివెందులలో జరిగే అధికారిక కార్యక్రమాలలో వారు పాల్గొంటారు అని అంటున్నారు. దాంతో అక్టోబర్ 5న ఏపీ మొత్తం పులివెందుల వైపు చూసే అవకాశం ఉంది. అలా ఓవర్ టూ పులివెందులగా ఆ రోజు కొన్ని గంటల పాటు మీడియా మొత్తం ఫోకస్ చేయనుంది.



**రాజకీయంగా చర్చ :**

నిజానికి అధికార పార్టీ పెద్దలు ఎక్కడికి అయినా వెళ్లవచ్చు. అయితే ప్రత్యేకించి కొన్ని ప్రాంతాలకు వెళ్ళినపుడు అక్కడ పొలిటికల్ వైబ్రేషన్స్ వేరేగా ఉంటాయి. అందుకే అంతటి చర్చకు ఆస్కారం ఏర్పడుతుంది. విషాయానికి వస్తే అక్టోబర్ 5వ తేదీన వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో బబు పవన్ పర్యటించనున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో బాబు పవన్ కలిసి పర్యటించనుండటం ఇదే మొదటిసారి కావడంతో ఈ విషయం రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే అధికారిక కార్యక్రమాల్లోనే వారు పాల్గొంటారు అని అంటున్నారు.

**అభివృద్ధికి శ్రీకారం :**

ఇక పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలం పార్నపల్లె సమీపంలో సుమారు 480 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన భారీ తాగునీటి ప్రాజెక్టు జల్ జీవన్ మిషన్ అమరజీవి జలధారని చంద్రబాబు పవన్ కలిసి ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా ఏడు మండలాల్లోని సుమారు 5.5 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందనుంది. అదే విధంగా పులివెందుల పరిధిలోని అర్హులైన పేద ప్రజలకు శాశ్వత ఇళ్ల పట్టాలను ఈ ఇద్దరు నేతలు పంపిణీ చేయనున్నారు. పులివెందుల నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు మౌలిక వసతుల పనులకు సైతం శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం ఈ పర్యటనలో భాగంగా కూటమి ప్రభుత్వం తరపున ఒక భారీ బహిరంగ సభను కూడా నిర్వహించేందుకు అధికారులు స్థానిక కూటమి నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. మరి ఈ సభలో బాబు పవన్ ఏమి మాట్లాడుతారు అన్నదే ఉత్కంఠను రేపుతోంది.

**స్థానిక ఎమ్మెల్యేగా :**

జగన్ మూడు సార్లు పులివెందుల నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. అలాగే ఒకసారి ముఖ్యమంత్రిగా రెండు సార్లు ప్రతిపక్ష నేతగా ఉన్నారు. గతంలో విపక్ష నేతగా అసెంబ్లీకి హాజరైన జగన్ ఈసారి మాత్రం అసలు వెళ్లడం లేదు, దాంతో స్థానిక ఎమ్మెల్యేగా జగన్ గురించి కూటమి పెద్దలు ఏమి మాట్లాడుతారు అన్నది కూడా చర్చగా ఉంది. అసెంబ్లీకి స్థానిక ఎమ్మెల్యే రావడం లేదన్న అంశం ప్రస్తావిస్తే కనుక అది రాజకీయంగా కాక పుట్టించే చాన్స్ ఉంది. నిజానికి ఎమ్మెల్యేగా పులివెందుల అభివృద్ధి విషయంలో జగన్ ఏమి చేశారు, కూటమి ప్రభుత్వం ఏమి చేసింది అన్నది కూడా ఈ ఇద్దరు నేతలు వివరించే చాన్స్ ఉంది. మొత్తానికి బాబు జగన్ కలిసి పులివెందుల రావడం అన్నది రాజకీయంగా చర్చకు తావు ఇస్తోంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పులివెందుల మున్సిపాలిటీ, అలాగే జెడ్పీటీసీలు ఎంపీపీలు కూడా గెలుచుకోవాలని కూటమి పక్కగా టార్గెట్ చేస్తోంది.

# వైసీపీ ఎంపీ: మాస్ పాలిటిక్స్ చేయాల్సిందే... !



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో రాజకీయం అంటే.. ఊర మాస్! ఈ మాట నాయకులే చెబుతున్నారు. క్లాస్ పాలిటిక్స్ ఇక్కడ నడిచే పరిస్థితి లేదు. బహుశ ఈ విషయం ఇంకా వైసీపీ ఎంపీగా ఉన్న తిరుపతి నేత.. గురుమూర్తికి తెలిసినట్టుగా లేదు. ఆయన రెండోసారి విజయం దక్కించుకున్నాక కూడా ఇంకా క్లాస్ పాలిటిక్స్‌కే మొగ్గు చూపుతున్నారు. దీంతో ఆయన పెద్దగా పుంజుకుంటున్నట్టు కనిపించడం లేదన్నది పార్టీలో జరుగుతున్న చర్చ. గతంలో జగన్ కు ఫిజియోథెరపిస్ట్‌గా పనిచేసిన ఆయన, 2021 ఉపఎన్నికలో తొలిసారి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో రెండోసారి తిరుపతి ఎంపీగా విజయం సాధించారు.

నియోజకవర్గ సమస్యలపై ప్రశ్నలు సంధించే విషయంలో గురుమూర్తి ముందున్నమాట వాస్తవం. పార్లమెంటులో తిరుపతికి సంబంధించిన పలు మౌలిక సదుపాయాల సమస్యలపై వందకు పైగా ప్రశ్నలు సంధించారు. రైల్వే, రోడ్డు ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలు కూడా ఉన్నాయి. అదేసమయంలో తిరుపతిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూ ట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థను అమరావతికి తరలించాలనే ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ, తిరుపతిలోనే 15 ఎకరాల శాశ్వత క్యాంపస్ ఏర్పాటుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇక, తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వివాదంపై వైసీపీ తరపున ఎంపీ గట్టిగా వాయిస్ వినిపించారు. కానీ, ఇవేవీ పెద్దగా ఆయనకు పేరు తీసుకురావడం లేదు. రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోయినప్పటికీ, తిరుపతి రీజియన్‌లో పార్టీని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. జగన్ కు నమ్మకస్థుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో ముందంజలో ఉంటున్నారు. కానీ, మేజర్ పాలిటిక్స్‌విషయానికి వస్తే.. తిరుపతిలో కూటమి బలంగాఉంది. టీడీపీ, జనసేన, బీజేపీల నాయకులు రాజకీయంగా దూకుడు ప్రదర్శిస్తున్నారు.

వీరితో కంపేర్ చేసుకుంటేతిరుపతి ఎంపీగా గురుమూర్తి వెనుకబడ్డారన్నది వాస్తవం. ఈ విషయాన్ని పార్టీ నాయకు లు కూడా అధిష్టానానికి వివరిస్తున్నారు. ప్రస్తుతం మాస్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న నాయకులు మాత్రమే రాజకీయాల్లో దూకుడుగా ఉంటున్నారు. కానీ, గురుమూర్తి స్టైయిల్ వేరేగా ఉంది. దీంతో తిరుపతిలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చక్రం తిప్పుతున్నామని నాయకులు అంటున్నారు. అయితే.. దీనిని కొందరు నాయకులు వ్యతిరేకిస్తున్నారు. ఇక, ఎంపీగా తనకంటే ప్రత్యేక వర్గాన్ని మెయిటెన్ చేయకపోవడం ఒకరకంగా మంచిదే అయినా.. ఫ్యూచర్ పాలిటిక్స్‌కు మాత్రం ఎంపీకి ఇబ్బందన్న చర్చ ఉంది. సో.. గురుమూర్తి మాస్ పాలిటిక్స్‌వైపు దృష్టి పెట్టాలన్నది మెజారిటీ నాయకులు కోరుతున్న మాట.

## రాజకీయాల్లో రాణించే..శాసించే..
# సీన్ సాయిరెడ్డికి ఉందా?



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి అంత సీన్ ఉందా? రాజకీయాల్లో రాణించగలరా? అసలు ఏపీ రాజకీయాలను ఇసుమంతైనా శాసించగలరా? ఇదే ప్రశ్న వినిపిస్తుంది. కేవలం సామాజికవర్గం ఒక్కటే ఉంటే సరిపోదు. ఆర్థిక పరిస్థితులు కూడా అనుకూలించవు. రాజకీయాల్లో రాణించాలంటే.. శాసించాలంటే నిరంతరం జనంలో ఉండాలి. వారికి దగ్గరవ్వాలి. కేవలం ఒక పార్టీ పెట్టి తానేదో ఏపీ ప్రజలను ఉద్ధరిస్తానని బయలుదేరితే సాయిరెడ్డిని నమ్మేదెవరు? దగ్గరకు వచ్చేదెవరు? గత కొంత కాలంగా ఆయన మీడయా సమావేశాలను చూసిన తర్వాత అర్థమయింది ఇదే. తాజాగా ఉత్తరాంధ్ర నుంచి పాదయాత్ర చేస్తానని విజయసాయిరెడ్డి ప్రకటించారు. పాదయాత్రతో అధికారంలోకి రావడం కాని, మరొక పార్టీని దెబ్బతీయడం కాని జరిగితే ప్రతి ఒక్కరూ పాదయాత్ర చేస్తారు. మరి విజయసాయిరెడ్డి ఏం కోరుకుంటున్నారు? ఆయన రాజకీయ పార్టీ పెట్టింది ఎవరి కోసం? ఇదే రకమైన ప్రశ్నలు సోషల్ మీడియలో జోరుగా వినిపిస్తున్నాయి.

**సొంతంగా ఎదగగలరా?**

విజయసాయిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సొంతంగా రాణించేందుకు, ఒక సరికొత్త ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వైసీపీకి, రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన ఆయన, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సొంతంగా నూతన రాజకీయ పార్టీని స్థాపించే పనుల్లో నిమగ్నమయ్యారు. విజయసాయిరెడ్డి తాను పెట్టబోయే కొత్త పార్టీలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా తాను ఉండబోవడం లేదని, మహారాష్ట్రలో బాల్ థాకరే తరహాలో కేవలం పార్టీకి మెంటార్‌గా మాత్రమే ఉంటానని ప్రకటించారు. అలాగే తన పార్టీలో 66 శాతం అవకాశాలు 40 ఏళ్లలోపు యువతకే ఇస్తానని స్పష్టం చేశారు. దీని ద్వారా తెర వెనుక ఉండి నడిపించే వ్యూహకర్తగా రాణించాలని ఆయన భావిస్తున్నారు. ఇటు అధికార తెలుగుదేశం , అటు ప్రతిపక్ష వైసీపీ కుటుంబ పార్టీలుగా మారిపోయాయని ఆయన విమర్శిస్తున్నారు. ఈ రెండింటికీ ప్రత్యామ్నాయంగా మూడో ప్రత్యామ్నాయం శక్తిగా ఎదగాలని ఆయన రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారు.

**అనుభవం ఉన్నా.. పట్టు ఎక్కడ?**

వైఎస్ రాజశేఖర రెడ్డి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇద్దరికీ అత్యంత సన్నిహితుడిగా, వైసీపీలో నంబర్-2 నాయకుడిగా తెరవెనుక రాజకీయం నడిపిన అపార అనుభవం, వ్యూహాత్మక చతురత ఆయనకు ఉన్నాయి. విశాఖపట్నం, ఉత్తరాంధ్ర ప్రాంతాలతో ఆయనకు ఉన్న భావోద్వేగ బంధం, అక్కడ ఆయనకున్న పట్టు కొత్త పార్టీకి బలంగా మారే అవకాశం ఉంది. కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా ప్రజల ఆదాయం పెంచడం, ధరలు తగ్గించడం వంటి ఐదు సూత్రాల ఆర్థిక ఎజెండాతో ముందుకు వెళ్తున్నారు. అదే సమయంలో విజయసాయిరెడ్డి మొదటి నుండి వైసీపీ ముద్ర ఉన్న నాయకుడు కావడం వల్ల, ఆయన కొత్త పార్టీ పెడితే అది మెజారిటీగా వైసీపీ ఓట్లను, ఆ పార్టీ అభిమానులనే చీల్చే ప్రమాదం ఉందని ఆయన అనుచరులు భావిస్తున్నారు. కానీ అది సాధ్యం అయ్యే అవకాశం లేదు. వైఎస్ షర్మిల జగన్ ఓటు బ్యాంకును చీల్చలేకపోయారన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఏపీలో బలమైన పునాదులున్న కూటమి , వైసీపీలను ఎదుర్కొని క్షేత్రస్థాయిలో సొంత క్యాడర్‌ను, నమ్మకమైన నాయకత్వాన్ని నిర్మించుకోవడం అంత సులువు కాదు. మరి విజయసాయిరెడ్డి పేరులో విజయ అనే పేరు రాజకీయాల్లో కనుమరుగై చివరి పేరు మిగిలే అవకాశాలున్నాయన్న సెటైర్లు సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తున్నాయి.

# టీడీపీ వర్సెస్ వైసీపీ.. యుద్ధం మామూలుగా లేదుగా?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, వైసీపీ సోషల్ మీడియా వేదికగా యుద్ధమే చేస్తున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే ప్రతి నియోజకవర్గంలో టీడీపీ వర్సెస్ వైసీపీ మధ్య వార్ మామూలుగా లేదు. చిత్తూరు నియోజకవర్గంలో టీడీపీ మరియు వైసీపీ మధ్య రాజకీయ విమర్శలు సోషల్ మీడియాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వీడియోల

రూపంలో తీవ్రరూపం దాల్చాయి. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ఏఐ ద్వారా వీడియోను సోషల్ మీడియాలో పోరుకు దిగాయి. చూసే వారికి ఇది కొత్త అనుభవమయినా.. రెండు పార్టీలు తగ్గడం లేదు. ఒకరిపై మరొకరు బురద జల్లుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఈ రకంగా ఉపయోగపడుతుంది. వ్యక్తిగత దూషణలు, విమర్శలతో ప్రజలను తమ వైపునకు మళ్లించేందుకు చేసుకునే ప్రయత్నంలో భాగంగా రెండు పార్టీలు బహిరంగంగానే ఇటువంటి విమర్శలకు దిగుతుండటంతో చిత్తూరు నియోజకవర్గంలో క్షణం.. క్షణం ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలున్నాయి. ఎవరు చెప్పేది నిజం? ఏది అవాస్తవం? అన్నది ప్రజలు వచ్చే ఎన్నికల్లో తీర్పు రూపంలో చెబుతారా? లేదా? రెండు పార్టీల వైఖరి చూసి విసుగెత్తిపోతారా? అన్నది చూడాల్సి ఉంది.

**టీడీపీ ఆరోపణలతో...**

చిత్తూరులో ఏఐ పొలిటికల్ వార్ ముదిరిందనే చెప్పాలి. వైసీపీ ఇన్‌చార్జి విజయానందరెడ్డి, ఆయన అనుచరులపై ఎర్రచందనం స్మగ్లింగ్, ఇసుక, భూ దందాలు, అక్రమ లిక్కర్ వ్యాపారాలంటూ చిత్తూరు టీడీపీ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ వర్గం వీడియోలను విడుదల చేసింది. వైసీపీ నేత , చిత్తూరు నియోజకవర్గం విజయానందరెడ్డి ఎర్రచందనం స్మగ్లర్లతో న్న అనుబంధం, అక్రమ ఇసుక తరలింపు, భూ దందాలు చేయడం వంటి వాటిపై టీడీపీ ఆరోపణలు చేసింది. ఇది స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అనుచరుల పనేనని గుర్తించి వైసీపీ నేతలు దానికి బలంగా కౌంటర్ ఇస్తున్నారు. తమ నేతను బజారుకీడ్చిన జగన్మోహన్ పై వారు కూడా వీడియోలు తీసి పోస్టు చేయడంతో ఈ వివాదం ఎందాకా వెళుతుందన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది.

**వైసీపీ స్ట్రాంగ్ కౌంటర్...**

టీడీపీ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ వర్గం చేసిన ఆరోపణలకు వైసీపీ కౌంటర్ ఇచ్చింది. ఎమ్మెల్యేను టార్గెట్ చేస్తూ వైసీపీ సోషల్ మీడియా విభాగం 'బటర్ బన్ను ఎమ్మెల్యే' పేరుతో ఓ ఏఐ వీడియోను రూపొందించింది. రెండేళ్లుగా భూములు, ఇసుక, గ్రావెల్, గ్రానైట్ అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ఆరోపణలు గుప్పించింది. గురజాల జగన్మోహన్ వీడియోలతో వరస ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వీడియోలను పోస్టు చేసింది. ఈ రెండు పార్టీల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రచారం వైరల్ గా మారింది. బహిరంగ సభలు, ప్రెస్ మీట్లను దాటి ఇరు పార్టీలు సోషల్ మీడియా వేదికగా ఏఐ టెక్నాలజీని వాడుకుంటూ వ్యక్తిగత విమర్శలు, పరస్పర ఆరోపణలతో వీడియోలను వైరల్ చేస్తున్నాయి. పోలీసులు అప్రమత్తమయ్యారు. రెండు పార్టీల మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకునే అవకాశముందని భావించి పోలీసులు ఈ రకమైన వీడియోలు చేసిన వారిపై చర్యలకు సిద్ధమయినట్లు తెలిసింది.

# టీమిండియాకు ఎదురుదెబ్బ.. మూడో వన్డేకు ప్రసిద్ధ్ కృష్ణ దూరం.. యువ పేసర్ కు చాన్స్!

- వెస్టిండీస్‌తో రెండో వన్డేలో తొడ కండరాల గాయంతో మైదానం వీడిన ప్రసిద్ధ్
- అతని స్థానంలో యువ పేసర్ అన్షుల్ కంబోజ్‌కు జట్టులో చోటు
- పరీక్షల కోసం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్‌కు వెళ్లనున్న ప్రసిద్ధ్
- న్యూజిలాండ్ పర్యటనకు ప్రసిద్ధ్ లభ్యతపై నెలకొన్న ఆందోళన



**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌లో ఉన్న భారత జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. కీలక పేస్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ తొడ కండరాల గాయం (హ్యామ్‌స్ట్రింగ్) కారణంగా మూడో వన్డేకు దూరమయ్యాడు. అతని స్థానంలో యువ పేసర్ అన్షుల్ కంబోజ్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది.గువహటి వేదికగా బుధవారం జరిగిన రెండో వన్డేలో ఈ ఘటన చోటుచేసుకుంది. బౌలింగ్ చేస్తున్న సమయంలో ప్రసిద్ధ్ కృష్ణ అసౌకర్యంగా కనిపించాడు. తన తొలి స్పెల్‌లో నాలుగు ఓవర్లు వేసిన అతను, 31వ ఓవర్ వేసిన తర్వాత మైదానం వీడాడు. మొత్తం మీద కేవలం ఐదు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేయడంతో, అతని స్థానంలో జట్టు యాజమాన్యం పార్ట్ టైమ్ బౌలర్ నమన్ ధిర్‌తో బౌలింగ్ చేయించాల్సి వచ్చింది.గాయం తీవ్రతను అంచనా వేసేందుకు ప్రసిద్ధ్ కృష్ణను బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు పంపనున్నారు. అక్కడ జరిపే స్కాన్‌ల ఆధారంగా అతను కోలుకోవడానికి ఎంత సమయం పడుతుందనే దానిపై స్పష్టత రానుంది. "ప్రసిద్ధ్ మూడో వన్డే ఆడటం లేదు. తదుపరి పరీక్షల కోసం అతను బెంగళూరు వెళతాడు. ప్రస్తుతానికి అతని స్థానంలో కంబోజ్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది" అని బీసీసీఐ వర్గాలు గురువారం ఓ వార్తా సంస్థకు తెలిపాయి.అన్షుల్ కంబోజ్‌ను, ప్రస్తుతం పుదుచ్చేరిలో ఆస్ట్రేలియా 'ఏ' జట్టుతో జరుగుతున్న మ్యాచ్ నుంచి బీసీసీఐ వెనక్కి పిలిపించింది. ఆ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు తీసిన కంబోజ్, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం రెండు ఓవర్లు వేసిన అనంతరం, అతడికి తాజా సమాచారం అందించారు. దాంతో అతడు భారత జట్టుతో చేరేందుకు బయలుదేరాడు.

ప్రసిద్ధ్ గాయం కేవలం ఈ సిరీస్‌కే కాకుండా, త్వరలో జరగనున్న న్యూజిలాండ్ పర్యటనపైనా ఆందోళన కలిగిస్తోంది. ఆ పర్యటనలో ఐదు వన్డేలు, రెండు టెస్టులు ఉన్న నేపథ్యంలో ప్రసిద్ధ్ వంటి కీలక

బౌలర్ లభ్యత జట్టుకు చాలా ముఖ్యం. మూడో వన్డేలో ప్రసిద్ధ్ లేకపోవడంతో, ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లలో బెంచ్‌కే పరిమితమైన సీనియర్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు లేదా ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి తుది జట్టులో చోటు దక్కే అవకాశం కనిపిస్తోంది.

# వన్డే క్రికెట్‌లో కొత్త చరిత్ర.. ప్రపంచ రికార్డు బద్దలుకొట్టిన టీమిండియా!

- వెస్టిండీస్‌తో రెండో వన్డేలో భారత్‌కు చారిత్రక విజయం
- వన్డేల్లో టీమిండియాకు ఇదే అత్యధిక స్కోరు ఛేజింగ్
- కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అజేయ డబుల్ సెంచరీ
- అతివేగంగా 300 పరుగులు చేసిన జట్టుగా ప్రపంచ రికార్డు
- దక్షిణాఫ్రికా 18 ఏళ్ల రికార్డును బద్దలుకొట్టిన భారత్



**హైదరాబాద్ పెన్ పవర్:** శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా వన్డే క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. వెస్టిండీస్‌తో గువాహటి వేదికగా నిన్న జరిగిన రెండో వన్డేలో 406 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి అద్భుత విజయాన్ని అందుకుంది. వన్డే ఫార్మాట్‌లో భారత్‌కు ఇదే అతిపెద్ద విజయవంతమైన ఛేజింగ్ కావడం విశేషం. ఈ భారీ ఛేదనలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ముందుండి నడిపించాడు. కేవలం 133 బంతుల్లోనే అజేయంగా 223 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. గిల్ వీరోచిత ఇన్నింగ్స్‌తో టీమిండియా 43.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని పూర్తి చేసింది.

**భారత్ మరో ప్రపంచ రికార్డు**

ఈ మ్యాచ్‌లో భారత్ మరో ప్రపంచ రికార్డును కూడా తన ఖాతాలో వేసుకుంది. వన్డేల్లో అత్యంత వేగంగా 300 పరుగుల మార్కును అందుకున్న జట్టుగా నిలిచింది. కేవలం 175 బంతుల్లోనే (30 ఓవర్లలోపు) టీమిండియా ఈ ఘనతను సాధించింది. ఇంతకుముందు ఈ రికార్డు దక్షిణాఫ్రికా పేరిట ఉండేది. 2006లో జోహన్నెస్‌బర్గ్‌లో ఆస్ట్రేలియాపై ఆ జట్టు 194 బంతుల్లో 300 పరుగులు చేసింది. తాజాగా ఆ రికార్డును భారత జట్టు బద్దలుకొట్టింది.

# ఇషాన్ కిషన్ ఎమోషనల్.. భారత్ తరఫున ఆడటం వేరే ఫీలింగ్!

**పతకం కోసం ఆడటం ప్రత్యేకమన్న ఇషాన్**

**శ్రీలంకపై 80 పరుగులతో మెరిసిన కిషన్**

**45 పరుగులకే శ్రీలంక ఆలౌట్**

**జట్టు అవసరాలే ముఖ్యమన్న ఇషాన్**

**శనివారం పాకిస్థాన్‌తో స్వర్ణ పోరు**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా క్రీడల్లో భారత్ తరఫున ఆడటం.. అందులోనూ పతకం కోసం పోరాడటం చాలా ప్రత్యేకమైన అనుభూతినిస్తుందని వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అన్నాడు. సాధారణ అంతర్జాతీయ మ్యాచ్‌లతో పోలిస్తే ఆసియా క్రీడల్లో కొంత ఎక్కువ ఒత్తిడి ఉంటుందని చెప్పాడు. శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో ఇషాన్ కిషన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. 80 పరుగులతో రాణించి భారత్ 169 పరుగులు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అనంతరం భారత బౌలర్లు శ్రీలంకను కేవలం 45 పరుగులకే ఆలౌట్ చేయడంతో భారత్ ఘన విజయం సాధించింది."భారత్ కోసం ఆడుతున్నప్పుడు.. ముఖ్యంగా పతకం కోసం ఆడుతున్నప్పుడు మనసులో ఏదో ప్రత్యేకమైన భావన ఉంటుంది. ఇక్కడ బీసీసీఐ కోసం కాదు.. మొత్తం దేశం కోసం ఆడుతున్నామనే ఫీలింగ్ వస్తుంది. చుట్టూ భారత జెండాలు కనిపించడం, అభిమానులు పెద్ద సంఖ్యలో మద్దతు ఇవ్వడం ఆ అనుభూతిని మరింత పెంచుతుంది. బయటకు చూపించకపోయినా లోపల మాత్రం కొంత ఎక్కువ ఒత్తిడి ఉంటుంది" అని ఇషాన్ చెప్పాడు. పగుళ్లు కనిపించే పిచ్‌పై బ్యాటింగ్ చేయడం అంత సులభం కాదని ఇషాన్ తెలిపాడు. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం 150 పరుగులు చేస్తే సురక్షితంగా ఉంటామని ముందే అంచనా వేసినట్లు చెప్పాడు. ఒక బ్యాటర్ క్రీజులో కుదురుకుంటే చివరి వరకు ఉండి భారీ స్కోరు చేయాలన్నది జట్టు ప్రణాళికగా ఉందని వివరించాడు."ఇలాంటి పిచ్‌లపై వ్యక్తిగత లక్ష్యాల కంటే జట్టు అవసరాలే ముఖ్యం. పరిస్థితిని గమనిస్తూ చిన్న చిన్న విషయాలపై దృష్టి పెట్టాలి" అని పేర్కొన్నాడు.ఇక శనివారం పాకిస్థాన్‌తో జరగనున్న స్వర్ణ పతక పోరుపై కూడా ఇషాన్ స్పందించాడు. మ్యాచ్ గురించి ఎక్కువగా ఆలోచించకుండా ప్రశాంతంగా ఉండాలని, ఆ క్షణాలను ఆస్వాదిస్తూ ఆడాలని జట్టు భావిస్తోందన్నాడు.

జపాన్‌లో లభించిన ఆతిథ్యంపై ఇషాన్ ప్రశంసలు కురిపించాడు. భాష సమస్య ఉన్నప్పటికీ స్థానికులు ఎంతో సహాయం చేశారని చెప్పాడు. భారత అభిమానులు ఎక్కడికి వెళ్లినా మద్దతుగా నిలుస్తున్నారన్నారు. గెలిచినా ఓడినా తమకు అండగా ఉంటున్న అభిమానులకు ఎప్పటికీ కృతజ్ఞతలు చెబుతామని అన్నాడు.




# విరహంలో నవనీతం.. అదొక్కటే తపన!



సోషల్ మీడియా సంచలనం, ప్రముఖ నటి అవ్‌నీత్ కౌర్ మరోసారి తన అద్భుతమైన ఫ్యాషన్ లుక్‌తో అభిమానులను కట్టిపడేశారు. ప్రస్తుతం లండన్‌లో ఉన్న ఈ బ్యూటీ తన స్టైలిష్ అప్పియరెన్స్‌తో గ్లోబల్ లెవెల్‌లో ట్రెండ్ సెట్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు కొత్త ఫ్యాషన్ ట్రెండ్స్‌ను పరిచయం చేస్తూ యువతను ఆకట్టుకునే అవ్‌నీత్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.

-రెడ్ కార్పెట్ రెడీ- అనే క్యాప్షన్‌తో నవ్‌నీత్ పోస్ట్ చేసిన ఫోటోలు నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రసిద్ధ ఫోటోగ్రాఫర్ రోహిత్ యూకే కెమెరాలో బంధించిన ఈ ఫొటోల్లో యంగ్ బ్యూటీ ఎంతో గ్లామరస్‌గా కనిపిస్తున్నారు. అద్భుతమైన డిజైన్ కలిగిన ఎర్రటి గౌన్‌లో రాజసంలా మెరుస్తూ.. అందరి దృష్టిని తన వైపునకు తిప్పుకున్నారు.

ఈ పోస్ట్ చూసిన అభిమానులు, ఫాలోవర్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఆమెను -లాల్ పారీ-, -రెడ్ వెల్వెట్ గర్ల్- అంటూ ఎంతో ప్రేమగా కొనియాడుతున్నారు. --ఈ స్థాయి అందం చూడటానికి రెండు కళ్లు చాలవు-- అంటూ, కొందరైతే --ఈ హాట్‌నెస్ చూస్తుంటే ఒక వార్నింగ్ ఇవ్వాల్సిందేమో-- అంటూ సరదాగా కామెంట్లు పెడుతున్నారు.కేవలం ధరించిన దుస్తులే కాకుండా... విదేశీ గడ్డపై నవ్‌నీత్ ఆత్మవిశ్వాసం, రాజసమైన నడక అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అభిమాన పేజీలు ఈ లుక్‌ను ఒక ఫ్యాషన్ ఎడిటోరియల్‌తో పోల్చాయి. లండన్ వీధుల్లో ఆమె ఇస్తున్న ఈ అదిరిపోయే -సర్వ్-కు అభిమానులు ఫిదా అవుతున్నారు.

ఓవరాల్ గా అవ్‌నీత్ కౌర్ తన లేటెస్ట్ రెడ్ కార్పెట్ లుక్‌తో మరోసారి ఫ్యాషన్ ఐకాన్‌గా నిరూపించుకున్నారు. గ్లోబల్ స్థాయిలో తనదైన ముద్ర వేస్తూ.. ప్రతి పోస్ట్‌తోనూ యువతలో క్రేజ్ పెంచుకుంటూ దూసుకుపోతున్నారు. ఈ బ్యూటిఫుల్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.




Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com